ప్రజా
# రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888

**పాత్రికేయులు కావలెను**
తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న ప్రజా రిపబ్లిక్ తెలుగు దినపత్రికలో తెలుగు రాష్ట్రాలలో బ్యూరోలు, జిల్లా స్టాపర్లు, నియోజకవర్గ మరియు మండల స్థాయి పాత్రికేయులు కావలెను.
ఆసక్తి గలవారు సంప్రదించండి
9948814188 9985876888

Published From Nandyal : Cerculated in Nandyal,Kurnool,Kadapa,tirupathi,Prakasam, Krishna,Guntur,Nellore and All Distircts
సంపుటి - 02 సంచిక -362 పేజీలు - 8 వెల - 03/- మంగళవారం 21 ఏప్రిల్ 2026

# అన్నదానం గొప్పది

## పేదల ఆకలి తీర్చే లక్ష్యంతో అన్న క్యాంటీన్లు

**విజయవాడ పటమటలో అన్నక్యాంటీన్ ప్రారంభం -ఎన్టీఆర్ స్ఫూర్తితో ప్రారంభించామన్న చంద్రబాబు**



**విజయవాడ,ఏప్రిల్ 20, (రిపబ్లిక్ న్యూస్):**
ప్రతి ఒక్కరి కడుపు నిండాలని.. ఎవరూ ఆకలిలో ఉండకూడదనేదే అన్న క్యాంటీన్ల ప్రధాన లక్ష్యమని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలిపారు. అన్న ఎన్టీఆర్.. తిరుమలలో ప్రారంభించిన అన్నప్రసాదం కార్యక్రమం స్ఫూర్తితో ఈ అన్న క్యాంటీన్లు ఏర్పాటు చేశామన్నారు. సోమవారం విజయవాడ పటమటలో అన్న క్యాంటీన్‌ను సీఎం చంద్రబాబు దంపతులు ప్రారంభించారు. అనంతరం సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. పేద వారికి కేవలం దానం చేసినట్లుగా కాకుండా, వారు గౌరవ ప్రదమైన వాతావరణంలో.. శుభ్రమైన, నాణ్యమైన పౌష్టికాహారాన్ని పొందేలా చూడటమే ఈ కార్యక్రమం ప్రత్యేకత అని చెప్పారు. ?ఇక్కడ ప్రత్యేకమైన క్యాంపస్, కాంపౌండ్ వాల్, పరిశుభ్రమైన వాతావరణం ఉంటుందని పేర్కొన్నారు. కేవలం రూ.5లకే ఉదయం, మధ్యాహ్నం, రాత్రి మూడు పూటలా భోజనం అందిస్తున్నారని వివరించారు. ఆటో డ్రైవర్లు, ముఠా కార్మికులు, రోడ్లు ఊడ్చేవారు, ఇతర సామాన్య ప్రజలకు ఇది ఎంతో ప్రయోజనకరంగా **మిగతా 2లో...**



# అవకాశాలను అందిపుచ్చుకునేలా

**ప్రతి రంగంలో దక్షిణ కొరియాతో భాగస్వామ్యం: ప్రధాని మోదీ**

**మూడు రోజుల భారత పర్యటనకు వచ్చిన దక్షిణ కొరియా అధ్యక్షుడు**

**ఇరుదేశాల సంబందాలు బలోపేతం అయ్యే దిశగా పలు ఒప్పందాలు**

**న్యూఢిల్లీ : ఏప్రిల్ 20, (రిపబ్లిక్ న్యూస్):**
ప్రతి రంగంలోనూ అవకాశాలను అందిపుచ్చుకునే విధంగా దక్షిణ కొరియాతో భాగస్వామ్యం చేసుకుంటున్నామని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తెలిపారు. దక్షిణ కొరియా అధ్యక్షుడు లీ జే మ్యూంగ్ మూడు రోజుల పర్యటనలో భాగంగా భారతదేశానికి వచ్చారు. ఇరుదేశాల సంబంధాలు బలోపేతం అయ్యే దిశగా ప్రధాని మోదీ, లీ జే మ్యూంగ్ సమక్షంలో పలు అవగాహన ఒప్పందాలు జరిగాయి.
ఈ సందర్భంగా జరిగిన సంయుక్త మీడియా సమావేశంలో ప్రధాని మోదీ మాట్లాడుతూ, చిప్స్ నుంచి షిప్స్ వరకు, టాలెంట్ నుంచి సాంకేతిక వరకు, **మిగతా 2లో...**



# జెఇఇ మెయిన్‌లో మనోళ్లదే హవా..



**జేఈఈ మెయిన్ 2026 సెషన్-2 ఫలితాలు విడుదల**

**దేశవ్యాప్తంగా 26 మందికి 100 పర్సంటైల్**

**వంద పర్సంటైల్ సాధించిన వారిలో 10 మంది తెలుగు విద్యార్థులు**

**టాప్ 2.50 లక్షల మంది జేఈఈ అడ్వాన్స్‌డ్‌కు అర్హత**

**మే 17న జరగనున్న జేఈఈ అడ్వాన్స్‌డ్ పరీక్ష**

**న్యూఢిల్లీ : ఏప్రిల్ 20, (రిపబ్లిక్ న్యూస్):**
దేశంలో లక్షలాది మంది విద్యార్థులు ఎంతో ఉత్కంఠతో ఎదురుచూస్తున్న జెఇఇ మెయిన్ సెషన్-2 ఫలితాలు సోమవారం విడుదలయ్యాయి. మధ్యాహ్నం ఫైనల్ కీ విడుదల చేసిన ఎన్‌టిఎ అధికారులు.. తాజాగా పేపర్-1 (బిఇ/బిటెక్) పరీక్ష తుది ఫలితాలను ప్రకటించారు. అభ్యర్థులు తమ అప్లికేషన్ నెంబర్, పాస్‌వర్డ్, క్యాప్చా కోడ్ ఎంటర్ చేసి స్కోర్ కార్డును డౌన్‌లోడ్ చేసుకోవచ్చు.జెఇఇ మెయిన్ తుది విడత **మిగతా 2లో...**

# చర్చలపై అనిశ్చితి !

**మూసుకుపోతున్న దారులు ! ఇస్లామాబాద్‌కు అమెరికా ప్రతినిధి బృందం**

**ఇంకా నిర్ణయించలేదన్న ఇరాన్ -అమెరికా ఆధీనంలో ఇరాన్ కార్గో నౌక**

**టెహ్రాన్ ఆగ్రహం, ప్రతీకార దాడులు తప్పవని హెచ్చరిక**

**టెహ్రాన్, వాషింగ్టన్ :ఏప్రిల్ 20, (రిపబ్లిక్ న్యూస్):** పాకిస్తాన్ మధ్యవర్తిత్వంతో అమెరికా, ఇరాన్ మధ్య జరగాల్సిన రెండో దశ చర్చలపై సోమవారం అనిశ్చితి నెలకొంది. అమెరికా కాల్పుల విరమణను ఉల్లంఘిస్తోందని పేర్కొన్న ఇరాన్, శాంతి చర్చలకు తమ ప్రతినిధి బృందాన్ని పంపే విషయమై ఇంకా తుది నిర్ణయం తీసుకోలేదని ప్రకటించింది. **మిగతా 2లో...**




# జగిత్యాలలో కెసిఆర్ ప్రజా ఆశీర్వాద సభ

**కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ మంత్రి**
**టి.జీవన్ రెడ్డిని బిఆర్ఎస్ పార్టీలోకి ఆహ్వానించిన కెసిఆర్**

**జగిత్యాల ఏప్రిల్ 20 (రిపబ్లిక్ న్యూస్)**
కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ మంత్రి జీవన్ రెడ్డి బీఆర్ఎస్ పార్టీలో చేరారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని మినీ స్టేడియంలో ఏర్పాటు చేసిన జగిత్యాల ప్రజా ఆశీర్వాద సభా వేదికగా బీఆర్ఎస్ అధినేత కె.చంద్రశేఖరరావు స్వయంగా గులాబీ కండువా కప్పి జీవన్ రెడ్డిని పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా జీవన్ రెడ్డితో పాటు దాదాపు 40 మంది అనుచరులు కేసీఆర్ సమక్షంలో పార్టీలో చేరారు.
ఈ సందర్భంగా జీవన్ రెడ్డి మాట్లాడుతూ,కేసీఆర్ లాంటి మంచోడిని ఇన్ని రోజులు వదులుకున్నానని అన్నారు.కేసీఆర్ బాల్యం జగిత్యాలతో ముడిపడి ఉందని,కెసిఆర్ విద్యార్థి దశలో **మిగతా 2లో...**







# వైభవంగా ‘అప్పన్న’ చందనోత్సవం

**వేపగుంట (విశాఖపట్నం) :**
విశాఖలోని శ్రీ వరాహాలక్ష్మీ నృసింహస్వామి దేవస్థానంలో సోమవారం సింహాద్రి అప్పన్న చందనోత్సవం వైభవంగా సాగింది. ఏడాదికి ఒక్కసారి మాత్రమే లభించే అప్పన్న స్వామి నిజరూప దర్శనం కోసం యాత్రికులు భారీగా తరలివచ్చారు. సోమవారం తెల్లవారుజామున 2.40 గంటలకు**మిగతా 2లో...**

# ఉద్యోగం నుంచి డిస్మిస్

**ఏపీ సచివాలయ ఉద్యోగుల సంఘం మాజీ అధ్యక్షుడు వెంకట్రామిరెడ్డికి షాక్..**

**ఉద్యోగం నుంచి తొలగించిన ప్రభుత్వం**

**గత ఎన్నికల సమయంలో వైసీపీ తరపున ప్రచారం చేసిన వెంకట్రామిరెడ్డి**

**సర్వీస్ నిబంధనలను బేఖాతరు చేశారంటూ చర్యలు తీసుకున్న ప్రభుత్వం**

**రిటైర్మెంట్ బెనిఫిట్లు, పెన్షన్ ప్రయోజనాలను కూడా కోల్పోనున్న వెంకట్రామిరెడ్డి**



# ఎట్లొస్తారో చూస్తాం..

**ప్రతిపక్ష హోదా లేకుండా చేస్తాం**

**వచ్చే ఎన్నికల్లో చూస్కుందాం**

**ఔర్ ఏక్‌బార్ కాంగ్రెస్ సర్కార్**

**ఎవరడ్డొచ్చినా తొక్కుకుంటూ పోతాం**

**భారీ మెజార్టీతో విజయం సాధిస్తాం**

**ప్రజాపాలన ఎందుకు పోవాలో జీవన్‌రెడ్డే చెప్పాలి**

**: రైతు ఉత్సవ సభలో సీఎం రేవంత్‌రెడ్డి**

**-హైదరాబాద్ఏప్రిల్ 20, (రిపబ్లిక్ న్యూస్):**
‘వచ్చే ఎన్నికల్లో నువ్వో.. నేనోడ తేల్చుకుందాం రా.. కేసీఆర్‌డ’ అంటూ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి సవాల్ విసిరారు. ‘ప్రజాపాలన పోవాలి.. కేసీఆర్ రావాలిడ అంటూ ఓ పెద్ద మనిషి అంటున్నారుడమా పాలన ఎందుకు పోవాలి? పాపాల భైరవుడి లాంటి కేసీఆర్ ఎందుకు రావాలో ఆయనే చెప్పాలిడ’ అని మాజీ మంత్రి జీవన్‌రెడ్డిని ఉద్దేశించి సీఎం ఎద్దేవా చేశారు. వచ్చే ఎన్నికల్లో కేసీఆర్ ప్రతిపక్షహోదా కూడా ఊడగొట్టకపోతే తన పేరు మార్చుకుంటానంటూ ఆయన శపథం చేశారు. ఔర్ ఏక్‌బార్ కాంగ్రెస్ సర్కార్ అంటూ నినదించారు. **మిగతా 2లో...**



# వైభవంగా 'అప్పన్న' చందనోత్సవం

**మొదటిపేజీ తరువాయి**

చందన యాత్ర ప్రారంభమైంది. ఆలయ అనువంశిక ధర్మకర్త, గోవా గవర్నర్ పూసపాటి అశోక్ గజపతిరాజు లాంఛనప్రాయంగా తొలిదర్శనం చేసుకున్న అనంతరం యాత్రికులకు దర్శనం కల్పించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం తరపున హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. సాయంకాలం ఆరు గంటల సమయానికి లక్ష మందికిపైగా యాత్రికులు స్వామివారిని దర్శించుకున్నారు. రూ.1,500, రూ.1,000, రూ.300 ప్రత్యేక దర్శనాలతోపాటు ధర్మ దర్శనం లైన్లలో కూడా యాత్రికులు క్రమశిక్షణతో ముందుకు సాగారు. గతేడాది జరిగిన అపశ్రుతులను దృష్ట్యా అధికార యంత్రాంగం ఈసారి పటిష్ట ఏర్పాట్లు చేసింది. యాత్రికులకు ఎలాంటి అసౌకర్యమూ కలగకుండా దేవస్థానంలోని అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేశాయి. ఎండ తీవ్రత ఎక్కువగా ఉండడంతో మజ్జిగ, తాగునీరు, పాలు, బిస్కెట్లు, గ్లూకోజ్ వంటి పదార్థాలను పంపిణీ చేశారు. పోలీసు శాఖ గట్టి బందోబస్తు ఏర్పాటు చేసింది. స్వచ్ఛంద సేవా సంస్థలు యాత్రికులకు సేవలందించాయి.

# జెఇఇ మెయిన్‌లో మనోళ్లదే హవా..

**మొదటిపేజీ తరువాయి**

ఫలితాల్లో తెలుగు విద్యార్థులు సత్తా చాటారు. ఈ పరీక్షల్లో దేశవ్యాప్తంగా 26 మందికి 100 పర్సంటైల్ స్కోరు రాగా.. వీరిలో ఏకంగా 10 మంది తెలుగు విద్యార్థులే ఉండటం విశేషం. 100 పర్సంటైల్ స్కోరుతో అదరగొట్టిన వారిలో జొన్నల రోషన్ మణిదీప్ రెడ్డి (ఎపి), మంథా శివ కామేశ్ (తెలంగాణ), నరేంద్ర బాబు గారి మహిత్ (ఎపి), తుంగా దుర్గా సుప్రభాత్ (ఎపి), డి భవితేశ్ రెడ్డి (తెలంగాణ), పసల మోహిత్ (ఎపి), సాయి రిత్విక్ రెడ్డి (తెలంగాణ), వివాన్ శరద్ మహిశ్వరి (తెలంగాణ), బి వెంకట చంద్రశేఖర్ రెడ్డి (ఎపి), రిషి ప్రేమ్‌నాథ్ (తెలంగాణ) ఉన్నారు.

జెఇఇ (మెయిన్) సెషన్ 1, సెషన్ 2 పరీక్షల్లో విద్యార్థులు సాధించిన ఉత్తమ స్కోరును పరిగణనలోకి తీసుకొని జాతీయ ర్యాంకులను కేటాయించారు. ఈ పరీక్షల్లో రాణించి టాప్‌లో నిలిచిన మొత్తం 2.50 లక్షల మందికి జెఇఇ అడ్వాన్స్‌డ్ రాసేందుకు అవకాశం కల్పిస్తారు. మే 17న జరిగే ఈ పరీక్షకు ఏప్రిల్ 23 నుంచి మే 4 వరకు ఆన్‌లైన్ దరఖాస్తుల ప్రక్రియ కొనసాగనుంది. 'అడ్వాన్స్‌డ్'లోనూ సత్తాచాటిన విద్యార్థులకు జోసా కౌన్సెలింగ్ ద్వారా ప్రతిష్టాత్మక ఐఐటిల్లో ఇంజినీరింగ్ కోర్సుల్లో ప్రవేశాలు కల్పిస్తుంటారు.

**జెఇఇ మెయిన్ ఫైనల్ కీపై అభ్యంతరాలు.. ఎన్‌టిఏ వివరణ**

జెఇఇ మెయిన్ ఫైనల్ కీపై సామాజిక మాధ్యమాల్లో కొన్ని అభ్యంతరాలు వ్యక్తం కావడంపై ఎన్‌టిఏ స్పందించింది. తుది కీలను సమీక్షించినట్లు తెలిపింది. ఏప్రిల్ 8వ తేదీ సెషన్-2 కెమిస్ట్రీ పేపర్‌లో ప్రశ్నకు (క్యూ.691121589)కు సరైన ఆన్సర్ 3 అని తెలిపింది. ఏప్రిల్ 2న సెషన్-2లో జరిగిన ఫిజిక్స్ పేపర్‌లో ప్రశ్న (క్యూ.691121200)కు సరైన సమాధానం ఆర్ 60 అని తేల్చి చెప్పింది. నిపుణుల సమీక్ష అనంతరం వచ్చిన ఈ ప్రత్యామ్నాయ క్లెయిమ్‌లు తప్పుడు వ్యాఖ్యానాల ఆధారంగా ఉన్నట్లుగా పేర్కొన్న ఎన్‌టిఏ.. ఫైనల్ కీలో ఎలాంటి మార్పులూ లేవని స్పష్టం చేసింది.

# అవకాశాలను అందిపుచ్చుకునేలా

**మొదటిపేజీ తరువాయి**



ఎంటర్‌టైన్మెంట్ నుంచి ఎనర్జీ వరకు ప్రతి రంగంలో అవకాశాలను అందిపుచ్చుకునే విధంగా భాగస్వామ్యం కుదుర్చుకున్నట్లు తెలిపారు. వాణిజ్య ఒప్పందాల విలువ 2030 నాటికి 50 బిలియన్ డాలర్లకు చేర్చేందుకు ప్రయత్నాలు చేస్తున్నట్లు చెప్పారు.శాంసంగ్ ఎలక్ట్రానిక్స్ ఎగ్జిక్యూటివ్ చైర్మన్ లీ జే యోంగ్ భారత పర్యటనలో ఉన్న దక్షిణ కొరియా అధ్యక్షుడు లీ జే మ్యూంగ్, ప్రధాని నరేంద్ర మోదీలతో కలిసి సెల్ఫీ దిగారు. సోమవారం నోయిడాలోని శాంసంగ్ తయారీ కేంద్రంలో ఏర్పాటు చేసిన రాష్ట్ర విందు సందర్భంగా ఈ ఆసక్తికర దృశ్యం చోటుచేసుకుంది. ఇరు దేశాల నేతల మధ్య జరిగిన ద్వైపాక్షిక శిఖరాగ్ర సమావేశం అనంతరం ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా, భారత్‌లో శాంసంగ్ స్థానిక తయారీ సామర్థ్యాలను చాటిచెప్పారు.దక్షిణ కొరియా అధ్యక్షుడు లీ భారత్, వియత్నాం దేశాల పర్యటనలో భాగంగా భారీ వ్యాపార ప్రతినిధి బృందంతో కలిసి వచ్చారు. ఈ పర్యటనలో భాగంగా జరిగిన కొరియా-ఇండియా బిజినెస్ ఫోరంలో హ్యుందాయ్, ఎస్‌కే గ్రూప్, ఎల్జీ సంస్థల అధినేతలతో సహా సుమారు 250 మంది కొరియా వ్యాపారవేత్తలు పాల్గొన్నారు. 1996 నుంచి శాంసంగ్ తన నోయిడా ప్లాంట్‌లో బడ్జెట్ మోడల్స్ నుంచి ఫ్లాగ్‌షిప్ స్మార్ట్‌ఫోన్‌ల వరకు తయారుచేస్తోంది.

తన మూడు రోజుల పర్యటనలో భాగంగా, దక్షిణ కొరియా అధ్యక్షుడు ఢిల్లీలోని రాజ్‌ఘాట్‌ను సందర్శించి జాతిపిత మహాత్మా గాంధీకి నివాళులర్పించారు. "మహాత్మా గాంధీ శాంతి స్ఫూర్తి ప్రపంచాన్ని శాంతితో నింపాలని ఆశిస్తూ, నేను కూడా అందుకు సంయుక్తంగా కృషి చేస్తాను" అని లీ పేర్కొన్నారు. శాంతి, ప్రజాస్వామ్యం పునాదులపై ఇరు దేశాలు ఉజ్వల భవిష్యత్తును నిర్మించుకోవాలని 'ఎక్స్' వేదికగా ఆకాంక్షించారు.

# ఉద్యోగం నుంచి డిస్మిస్

**ఏపీ సచివాలయ ఉద్యోగుల సంఘం మాజీ అధ్యక్షుడు వెంకట్రామిరెడ్డికి షాక్..**

**ఉద్యోగం నుంచి తొలగించిన ప్రభుత్వం**

**ఏప్రిల్ 20, (రిపబ్లిక్ న్యూస్):** ఆంధ్రప్రదేశ్ సచివాలయ ఉద్యోగుల సంఘం మాజీ అధ్యక్షుడు కె.వెంకట్రామిరెడ్డిపై కూటమి ప్రభుత్వం సంచలన నిర్ణయం తీసుకుంది. గత సార్వత్రిక ఎన్నికల సమయంలో సర్వీస్ నిబంధనలను బేఖాతరు చేస్తూ వైసీపీ అభ్యర్థుల తరపున బహిరంగంగా ప్రచారం నిర్వహించారనే ఆరోపణలతో ఆయన్ను ఉద్యోగం నుండి తొలగిస్తూ (డిస్మిస్) సాధారణ పరిపాలన శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. ప్రభుత్వ ఉద్యోగిగా ఉంటూ రాజకీయ కార్యకలాపాల్లో పాల్గొనడం తీవ్రమైన క్రమశిక్షణారాహిత్యం కిందకు వస్తుందని, దీనిపై జరిగిన విచారణ అనంతరం ప్రభుత్వం ఈ కఠిన చర్యలు చేపట్టింది. ఈ నిర్ణయంతో ఆయన కేవలం ఉద్యోగాన్ని మాత్రమే కాకుండా, తనకు లభించాల్సిన రిటైర్మెంట్ బెనిఫిట్లు, పెన్షన్ ప్రయోజనాలను కూడా పూర్తిగా కోల్పోతారని తెలుస్తోంది.

# ఉదంపూర్‌లో ఘోర రోడ్డు ప్రమాదం

## లోయలోకి పడిన బస్సు ..20 మంది మృతి



**జమ్మూ :** జమ్మూకాశ్మీర్‌లోని ఉదంపూర్ జిల్లాలో సోమవారం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. రామ్‌నగర్ నుండి ఉదంపూర్‌కు వెళ్తున్న బస్సు అదుపుతప్పి లోయలోపడింది. ఈ ప్రమాదంలో 20 మంది మృతి చెందారు. 36 మంది గాయాలయ్యాయి.. ఈ ఘటనపై పోలీసు అధికారులు తెలిపిన వివరాల ప్రకారం కనోట్ గ్రామ సమీపంలో ఈ ప్రమాదం జరిగింది. సోమవారం ఉదయం 10 గంటలకు కొండ ప్రాంతమైన రామ్ నగర్ నుంచి ఉదంపూర్ రహదారిపై వెళ్తున్న బస్సు మలుపు తిరేగే సమయంలో అదుపుతప్పి వంద అడుగుల లోయలోకి పడిపోయింది. సమాచారం అందిన వెంటనే స్థానిక అధికారులు రెస్క్యూ ఆపరేషన్స్ చేపట్టారు. కాగా, ఈ ఘటనపై ఉదంపూర్ -రియాసి డిఐజి శివకుమార్ శర్మ మీడియాతో మాట్లాడుతూ.. బస్సు లోయలోకి పడే సమయంలో కింద రోడ్డుపై వెళుతున్న ఆటో రిక్షాను ఢకొఏట్టింది. దీంతో అందులోని ప్రయాణీకులు గాయపడ్డారని తెలిపారు. ఈ ఘటనపై ప్రధాని మోడీ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మతి చెందిన కుటుంబాలకు ప్రగాఢ సంతాపం తెలిపారు. మతులకు రెండు లక్షల నష్టపరిహారం, గాయపడిని వారికి 50 వేల రూపాయల్ని పిఎం రిలీఫ్ ఫండ్ కింద సహాయం చేస్తున్నట్లు ఆయన ప్రకటించారు. లెఫ్ట్ నెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా ఈ ఘటన హదయ విదారకరమన్నారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. బాధితులకు సాధ్యమైన అన్ని సహాయ సహకారాలు అందించాలని ఆయన జిల్లా యంత్రాంగం, పోలీసులు, ఎన్డీఆర్ఎఫ్, ఆరోగ్య శాఖలను ఆదేశించారు. ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా మతుల కుటుంబాలకు సంతాపం తెలిపారు. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని కోరుకున్నారు. ఈ ఘటనలో గాయపడిన వారు ఉదంపూర్ ప్రభుత్వ మెడికల్ కాలేజీలో చికిత్స పొందుతున్నారు.

# అన్నదానం గొప్పది

**మొదటిపేజీ తరువాయి**

ఉంటుందని ఆయన ఆశాబావం వ్యక్తం చేశారు. ఇస్కాన్ ఫౌండేషన్ వారు సెంట్రలైజ్డ్ కిచెన్ ద్వారా చాలా రుచికరమైన, నాణ్యమైన పౌష్టికాహారాన్ని అందిస్తున్నారని గుర్తు చేశారు. ప్రస్తుతం రాష్ట్రంలో 269 అన్న క్యాంటీన్లు పని చేస్తున్నాయని సీఎం చంద్రబాబు నాయుడు తెలిపారు. ఇటీవల 62 కొత్త క్యాంటీన్లను ప్రారంభించామన్నారు. త్వరలోనే మరో 5 క్యాంటీన్లు ప్రారంభించి.. వాటి సంఖ్యను 274 కు చేర్చనున్నామని చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా అన్న క్యాంటీన్లలో రూ.76 లక్షల వ్యయంతో మూడు పూటలా ఉచిత భోజనం అందించేందుకు ముందుకు వచ్చిన తన సతీమణి నారా భువనేశ్వరిని ఈ సందర్భంగా చంద్రబాబు అభినందనలతో ముంచెత్తారు. ప్రతి ఒక్కరూ తమకు తోచిన విధంగా.. ఒక పూట భోజనం లేదా ఒక రోజు క్యాంటీన్ ఖర్చును భరించడం ద్వారా ఈ అన్నదాన కార్యక్రమంలో భాగస్వాములు కావాలని ప్రజలను కోరుతున్నామన్నారు. ఇది కేవలం ప్రభుత్వం చేసే పని మాత్రమే కాకుండా, ప్రజలందరూ ఒక స్ఫూర్తితో కలిసి రావాల్సిన వేదిక ఇది అని పేర్కొన్నారు. ప్రజలను ఆదుకునే కార్యక్రమాలు నిరంతరాయంగా జరగాల్సి ఉందన్నారు. ఇది కేవలం ఒక పూట ఆహారం అందించడంతో ముగిసిపోయేది కాకూడదని.. ?ప్రజల అభివృద్ధి కోసం దీర్ఘకాలిక ప్రణాళికలతో ముందుకు వెళ్లాల్సి ఉందని చెప్పారు. వారిని మనతో సమానంగా అన్ని రంగాల్లో పైకి తీసుకురావాల్సి ఉందని చెప్పారు. సమాజంలో ఉన్న ఆర్థిక అసమానత లను తగ్గించే దిశగా ప్రతి ఒక్కరూ ఆలోచించాల్సిన అవసరం ఉందని



పేర్కొన్నారు. అదే నిజమైన ప్రజాస్వామ్యం, సమాజానికి స్ఫూర్తి కూడా అని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ అంటేనే 'అన్నపూర్ణ' అని గుర్తు చేశారు. రాష్ట్రంలో ఎవరూ కూడా ఆకలితో అలమటించ కూడదన్నారు. గత ప్రభుత్వం పేదలకు అన్నం పెట్టే 'అన్న క్యాంటీన్లను' మూసివేసిందని విమర్శించారు. భోజనం పెట్టే వారిపై తప్పుడు కేసులు పెట్టి అరెస్ట్ చేయడం వారి ప్రవర్తనకు నిదర్శనమని పేర్కొన్నారు. రాష్ట్రంలోని పేదలను ఆదుకోవడానికి అందరూ కలిసికట్టుగా ముందుకు రావాలంటూ ప్రజలకు ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు.

# చర్చలపై అనిశ్చితి !

అమెరికా నౌకాదళం తమ దేశానికి చెందిన ఒక కార్గో నౌకపై కాల్పులు జరిపి దానిని స్వాధీనం చేసుకోవడంపై ఇరాన్ ఆగ్రహించింది. ప్రతీకార దాడులు చేస్తామని హెచ్చరించింది. నౌకలోని సిబ్బంది, వారి కుటుంబ సభ్యులు సురక్షితంగా ఉన్నారని రూఢ చేసుకున్న తర్వాత దాడులకు దిగుతామని తెలిపింది. ఇదిలా ఉండగా అమెరికా ఉపాధ్యక్షుడు జెడి వాన్స్, సీనియర్ అధికారులతో కూడిన బృందం చర్చల నిమిత్తం ఇస్లామాబాద్‌కు బయలుదేరింది. తాజా పరిణామాలు పశ్చిమాసియాలో తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయి.

**అమెరికా దురాక్రమణపై స్పందిస్తాం : ఐఆర్‌జిసి**

గల్ఫ్ ఆఫ్ ఒమన్‌లో తమ నౌకను అమెరికా స్వాధీనం చేసుకోవడంపై ఇరాన్ భగ్గుమంది. అమెరికా దళాలపై 'అవసరమైన చర్యలు' తీసుకుంటామని హెచ్చరించింది. అమెరికా దళాల దురాక్రమణపై నిర్ణయాత్మకంగా స్పందించేందుకు ఇరాన్ ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్ కార్ప్స్ (ఐఆర్‌జీసీ) సిద్ధంగా ఉన్నదని తస్నిమ్ వార్తా సంస్థ తెలియజేసింది. నౌకలో సిబ్బందితో పాటు వారి కుటుంబ సభ్యులు కూడా వున్నందున ఇరాన్ ఆచితూచి అడుగులు వేస్తోంది. ఇలాంటి పరిస్థితులలో రెండో విడత చర్చలకు అవకాశమే లేదని ఇరాన్ విదేశాంగ శాఖ ప్రతినిధి ఇస్మాయిల్ బాఘై స్పష్టం చేశారు. ఇరాన్ జాతీయ ప్రయోజనాలను కాపాడుకునే విషయంలో గడువులు, అల్టిమేటంలు విధించడంపై తమకు నమ్మకం లేదని ఆయన చెప్పారు.

**దిగ్బంధనం కొనసాగినంత కాలం చర్చల్లేవు**

తమ ఓడరేవుల దిగ్బంధనం కొనసాగినంత కాలం పాకిస్తాన్‌కు ప్రతినిధి బృందాన్ని పంపేదే లేదని ఇరాన్ తేల్చి చెప్పింది. 'హర్మూజ్‌ను తెరిస్తే, ఇరాన్ ఓడరేవులను దిగ్బంధించడం కొనసాగితే మేము తప్ప అన్ని దేశాలు వ్యాపారం చేసుకుంటాయి' అని ఇరాన్ పార్లమెంట్ స్పీకర్ మహమ్మద్ బాఘర్ ఘలీబఫ్ వ్యాఖ్యానించారు. ట్రంప్ ప్రకటనపై మండిపడిన ఇరాన్ చర్చల బృందం సభ్యుడు, రాజకీయ విశ్లేషకుడు మహమ్మద్ మరాండీ ఘాటుగా హెచ్చరికలు జారీ చేశారు. 'ఇరాన్ ప్రతీకారం తీర్చుకుంటుంది. యూఎఇ, బహ్రెయిన్, సౌదీ అరేబియా, ఖతార్, కువైట్‌లను వెంటనే విడిచిపొండి. ఇరాన్ ప్రతీకార చర్యలకు దిగి అన్నింటినీ ధ్వంసం చేస్తుంది' అని హెచ్చరించారు..

ఇదిలావుండగా, చర్చలపై సందిగ్ధత కొనసాగుతున్నప్పటికీ పాకిస్తాన్ రాజధాని ఇస్లామాబాద్‌లో శాంతి చర్చలు జరిగే వేదిక వద్ద పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు.

**ఇరాన్ నౌకపై పలు రౌండ్ల కాల్పులు**

గల్ఫ్ ఆఫ్ ఒమన్‌లో ఇరాన్ ఓడరేవుల నుండి నౌకల రాకపోకలను దిగ్బంధించిన నేపథ్యంలో తమ ఆదేశాలను ఇరాన్ నౌక ఉల్లంఘించిందని, అందుకే తమ దళాలు దానిపై కాల్పులు జరిపి ఇంజిన్ గదికి నష్టం కలిగించాయని, ఆ తర్వాత తమ నావికులు నౌకను స్వాధీనం చేసుకున్నారని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చెప్పుకొచ్చారు. హర్మూజ్ జలసంధి సమీపంలో ఈ ఘటన జరిగింది. కాగా ఇరాన్ పతాకంతో గల్ఫ్ ఆఫ్ ఒమన్‌ను దాటేందుకు ప్రయత్నించిన నౌకకు చెందిన ఇంజిన్ గదిపై అనేక రౌండ్ల కాల్పులు జరిపామని అమెరికా సైన్యం తెలిపింది.

**హర్మూజ్‌పై పట్టును వదులుకోం : ఇరాన్**

హర్మూజ్ జలసంధిపై నియంత్రణను వదులుకునే ప్రశ్నే లేదని ఇరాన్ తేల్చి చెప్పింది. అది తమ నుండి విడదీయరాని హక్కు అని ఐఆర్‌జిసి మాజీ కమాండర్ ఇబ్రహీం అజిజి చెప్పారు. హర్మూజ్‌లో నౌకల రాకపోకలపై ఇరాన్ నిర్ణయం తీసుకుంటుందని, అనుమతులు కూడా ఇస్తుందని తెలిపారు. తాజా పరిణామాల నేపథ్యంలో శత్రువును ఎదుర్కోవడానికి హార్మూజ్ ఒక ఆయుధంగా, ఆస్తిగా మారిందని తెలిపారు.

**భగ్గుమన్న చమురు ధరలు**

హార్మూజ్ జలసంధిని ఇరాన్ తిరిగి మూసివేయడంతో అంతర్జాతీయ మార్కెట్లలో చమురు ధరలు భగ్గుమన్నాయి. అంతర్జాతీయ బెంచ్‌మార్క్ అయిన బ్రెంట్ క్రూడ్ ఏడు శాతం పెరిగి 96.88 డాలర్లకు చేరింది. ఇరాన్ కార్గో నౌకను అమెరికా స్వాధీనం చేసుకున్న తర్వాత శాంతి ఒప్పందానికి తలుపులు దాదాపుగా మూసుకుపోయిన నేపథ్యంలో సోమవారం చమురు ధరలు మరింతగా పెచ్చరిల్లాయి. శుక్రవారం నుంచి చమురు ధరలు పెరుగుతూనే ఉండడం గమనార్హం. హార్మూజ్‌ను తెరుస్తున్నామంటూ ఇరాన్ చేసిన ప్రకటనతో దిగివచ్చిన చమురు ధరలు ఇప్పుడు మళ్లీ పెరుగుతున్నాయి. ఇప్పటివరకు పశ్చిమాసియాలో జరిగిన దాడుల్లో 3,375మంది మరణించారని ఇరాన్ సోమవారం ప్రకటించింది.

# జగిత్యాలలో కెసిఆర్ ప్రజా ఆశీర్వాద సభ

**మొదటిపేజీ తరువాయి**

జగిత్యాల అంగడి బజార్‌లో గడిపాడని జీవన్ రెడ్డి తెలిపారు. రేవంత్ రెడ్డి ఎన్నికల సమయంలో ఎకరానికి రూ.15 వేలు ఇస్తానని ఇప్పుడు అసలు రూ.10 వేలు కూడా ఇవ్వడం లేదని అన్నారు.ఇప్పటికి మూడు సార్లు రైతుబంధుకు ఎగనామం పెట్టిన రేవంత్ రెడ్డి,

ఈరోజు కేసీఆర్ జగిత్యాలకు వస్తున్నాడని ఒక ఎకరానికి రైతుబంధు వేయడానికి మాత్రమే సభ పెట్టాడని ఎద్దేవా చేసారు.కేసీఆర్ జగిత్యాలకు వస్తున్నారని తెలిసి.. నిన్నటిదాకా నిద్రపోయిన రేవంత్ రెడ్డి ఇవాళ మేడిగడ్డ దగ్గరికి పోయాడు ఎాదీజ నిర్మాణ దశలో కుంగిపోతే 8 మంది కార్మికల శవాలు కూడా తీయలేక పోయారు.. ఏదో మేడిగడ్డ రెండు పిల్లర్లు కుంగినందుకు ఇంత చేస్తున్నారురెండు సంవత్సారాలు బాగానే నడిచింది.. రేపు కరువు వస్తే మనపరిస్థితి ఏంటని మాజీ మంత్రి జీవన్ రెడ్డి ఆక్రోశం వెళ్లగక్కారు.

తెలంగాణ ఆవిర్భావం సమయంలోనే తనను బీఆర్ఎస్ పార్టీలో చేరాలని కేసీఆర్ ఆహ్వానించారని వెల్లడించారు. కేసీఆర్ అంటే తనకు మొదటి నుంచి అభిమానం ఉందన్నారు. కాంగ్రెస్ చూపించిన వివక్ష నేపథ్యంలోనే ఈ పార్టీలో చేరానని వెల్లడించారు. క్రమశిక్షణ కలిగిన నాయకుడిగా కాంగ్రెస్‌లో కొనసాగానన్నారు. కేసీఆర్ ప్రవేశపెట్టిన పథకాలన్నింటిని ఈ ప్రభుత్వం అమలు చేయడం లేదని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతుబంధును ఎగ్గొట్టిందని మండిపడ్డారు. తన ప్రజాజీవితంలో దీనిని ఓ మలుపుగా భావిస్తున్నానన్నారు. ఈరోజుతో తెలంగాణ రాష్ట్రానికి పట్టుకున్న శని పీడ విరుగడ కావాలనిఅందుకోసమే కెసిఆర్ నాయకత్వంలో బీఆర్ఎస్ పార్టీలో చేరనని జీవన్ రెడ్డి అన్నారు.

ఇక సభలో కెసిఆర్ ప్రసంగిస్తూ చీకట్లో జడుసుకుంటే ఒక చెట్టే నీ చుట్టూరా అరణ్యమై భయపెడుతదని గుండె




ధైర్యం ఉంటే నీ వెంట అదే పెద్ద సైన్యమై నిలుస్తుందని జగిత్యాలకు చెందిన కవి అలిశెట్టి ప్రభాకర్ రాసిన కవితను గుర్తు చేసుకున్న కేసీఆర్,

పిల్లి శాపనార్థలకు ఉట్టి తెగిపడుతుంద కెసిఆర్ అంటే గిట్టని వాడు కెసిఆర్ చావాలని కోరుకుంటే చస్తాడ, నా చావును కోరుకునే వాళ్ళకి వార్నింగ్

నువ్వు వెయ్యి జన్మలు ఎత్తినా నేను చావను నా కొడకా అంటూ కేసీఆర్ రేవంత్ రెడ్డి మీద మండిపడ్డారు.

మంచి మాటకి వినకపోతే.. లాగులు పగిలే దాక కొట్టాలి, గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో మిషన్ భగీరథ నీళ్లు రాలేదా? మరి ఇప్పుడు ఏం రోగం పుట్టింది.

కట్టిన ఇల్లు పెట్టిన పోయి కదా? మరి నీళ్లు ఇవ్వడానికి ఈ కాంగ్రెస్ వాళ్లకి ఏం రోగమని కేసీఆర్ ప్రశ్నించారు. కేసీఆర్ సభ ఉందంటే రెండో విడత రైతుబంధు ఇస్తున్నారు..మరి మూడవ విడత ఇవ్వాలంటే కేసీఆర్ ఇంకో సభ పెట్టాలా అని ప్రశ్నించారు.

కెసిఆర్ హైడ్రాపై కీలక వ్యాఖ్యలు చేశారు. అధికారంలోకి రాగానే హైడ్రాను ఎత్తివేస్తామని కేసీఆర్ అన్నారు. హైడ్రా ద్వారా అనేక మంది ప్రజల ఇండ్లను నేలమట్టం చేశారని, మూసీ ప్రక్షాళన పేరుతో పేదలకు నిలువనీడలేకుండా చేశారని మండిపడ్డారు. హైడ్రాను కూడా నిజామాబాద్‌కు తీసుకొస్తామని కాంగ్రెస్ పీసీసీ చీఫ్ చెప్పారని, హైదరాబాద్లో హైడ్రా, నిజామాబాద్లో నిడ్రా, జగిత్యాలలో జిడ్రానా? అని హైడ్రాను ఎద్దేవా చేసారు. బోడగుండా హైడ్రాతో పేదలను ఆగం పట్టించారని ధ్వజమెత్తారు. 24గంటల విద్యుత్తు సరఫరా అందజేశామని, కానీ దరిద్రుల పాలనలో రైతులు, ప్రజలు అరిగోసలు పడుతున్నారని మండిపడ్డారు. అనేక ప్రాంతాల్లో పంటలు ఎండిపోయిన వార్తలు పేపర్లో, టీవీల్లో చూశామన్నారు. ప్రస్తుతం అనేక పథకాలకు ఎగనామం పెట్టరని విమర్శించారు. రైతు రుణమాఫీ రెండు లక్షల వరకు చేస్తామని మాట మార్చారని, ఫించనులు పెంచుతామని మోసపూరిత హామీలతో ప్రజలను వంచించారని ఆందోళన వ్యక్తం చేశారు.

రాష్ట్ర ఆర్థిక ఆదాయం ప్రస్తుతం దిగజారిపోయింది. రాష్ట్రంలో రియల్ ఎస్టేట్ దారుణంగా పడిపోయింది. కాంగ్రెస్ పాలనలో రాష్ట్రం ఆర్థికంగా భారీగా నష్టపోయిందన్నారు. పండించిన పంటలను కొనకుండా, బోనస్ పేరుతో రైతులను మోసగించారని వాపోయారు. ఉద్యోగులను మోసగించారు, ఆటో కార్మికుల ఉపాధిని కొల్లగొట్టారని విమర్శించారు. విద్యార్థులకు ఫీజు బకాయిలు చెల్లించకుండా కాంగ్రెస్ ప్రభుత్వం ఆగం చేస్తుందని మండిపడ్డారు.

మళ్లీ రాష్ట్రంలో బిఆర్ఎస్ రాకతో రాష్ట్ర పునర్ నిర్మాణం చేపడతామని దీమా వ్యక్తం చేశారు.

ఈ జగిత్యాల జైత్ర యాత్రతోనే రాజకీయ పునరేకీకరణ జరిగి మనం విజయం సాధించేలా చూడాలని కేసీఆర్ ప్రజలను కోరారు

# ఎట్లొస్తారో చూస్తాం..

**మొదటిపేజీ తరువాయి**

ఎవరడ్డొచ్చినా తొక్కుకుంటూ పోతాండభారీ మెజార్టీతో ముచ్చన్నెల జెండా ఎగరేస్తామని ధీమా వ్యక్తం చేశారు. సోమవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలం నస్తూరిపల్లిలో నిర్వహించిన 'ప్రజాపాలన-రైతు ఉత్సవాల' బహిరంగ సభలో సీఎం రేవంత్‌రెడ్డి ప్రసంగించారు. సభావేదిక నుంచి రెండోవిడత రైతు భరోసా నిధులను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్‌పైనా, ఆ పార్టీ అధినేత కేసీఆర్‌పైనా తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఆనాడు డీఎస్, వైఎస్ జోడెద్దుల్లా పని చేసి కాంగ్రెస్‌ను అధికారంలోకి తీసుకొచ్చారని గుర్తు చేశారు. అదే మాదిరిగా పీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్ గౌడ్‌తోపాటు కార్యకర్తల సహకారంతో తాను రెండోసారి పార్టీని అధికారంలోకి తీసుకొస్తానని వ్యాఖ్యానించారు. తద్వారా చరిత్రను తిరగరాస్తానని ధీమా వ్యక్తం చేశారు. ఎన్నికలు ఎప్పుడొచ్చినా బీఆర్ఎస్ ఓటమి తప్పదని, అది జగిత్యాలతోనే ప్రారంభమవుతుందని హెచ్చరించారు. ఉప ఎన్నికలు, సర్పంచ్ ఎన్నికలు, మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ సత్తా చాటిందని గుర్తు చేశారు. చివరికి జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో సైతం కేసీఆర్‌కు ఘోరీ కట్టామన్నారు. వచ్చే ఎన్నికల్లో ఆ ఘోరీ మీద కాంగ్రెస్ జెండాను ఎగరేస్తామని హెచ్చరించారు.

# సుదర్శన్ సర్జికల్ క్యాన్సర్ కేర్ క్లినిక్ ప్రారంభోత్సవం

**క్లినిక్ ఏర్పాటు చేసిన ప్రముఖ క్యాన్సర్ సర్జన్ డాక్టర్ వై. నాగ సుదర్శన్ రెడ్డి, క్యాన్సర్ మెడికల్ స్పెషలిస్ట్ డాక్టర్ సుస్మిత**

**. క్లినిక్ ప్రారంభించిన ఐఎంఏ జాతీయ కేంద్ర కమిటీ సభ్యులు డాక్టర్ రవి కృష్ణ**

**. క్యాన్సర్ ను ప్రాథమిక దశలో గుర్తించడం అవసరం: డాక్టర్ నాగ సుదర్శన రెడ్డి**



**నంద్యాల ఏప్రిల్ 20 (రిపబ్లిక్ న్యూస్) :**
నంద్యాల ఉదయానంద మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి క్యాన్సర్ విభాగంలో క్యాన్సర్ శస్త్ర చికిత్సా నిపుణులుగా పనిచేస్తున్న ప్రముఖ క్యాన్సర్ సర్జన్ డాక్టర్ వై నాగ సుదర్శన్ రెడ్డి, క్యాన్సర్ మెడికల్ స్పెషలిస్ట్ గా పని చేస్తున్న డాక్టర్ సుస్మిత లు , పట్టణ ప్రజలకు ఓపిడి సేవలు అందించాలని ఉద్దేశంతో పద్మావతి నగర్ మెయిన్ రోడ్డు లో మున్సిపల్ ఆఫీసు సమీపంలో, ఎమ్మెస్సార్ ఆసుపత్రి పక్కన సోమవారం "సుదర్శన్ సర్జికల్, క్యాన్సర్ కేర్ క్లినిక్ " ను ఐఎంఏ జాతీయ కేంద్ర కమిటీ సభ్యులు, రాష్ట్ర ఐఎంఏ మాజీ అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ రవి కృష్ణ మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా ఉదయానంద క్యాన్సర్ ఆసుపత్రిలో క్యాన్సర్ శస్త్ర చికిత్స నిపుణులు గా, లాప్రోస్కోపిక్ సర్జన్ గా పనిచేస్తున్న డాక్టర్ వై. నాగ సుదర్శన్ రెడ్డి, క్యాన్సర్ మెడికల్ స్పెషలిస్ట్ గా పని చేస్తున్న డాక్టర్ సుష్మిత నంద్యాల ప్రజలకు పట్టణంలోనే అందుబాటులో సేవలు అందించాలనే ఉద్దేశంతో క్లినిక్ ప్రారంభించడం ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. క్లినిక్ లో ప్రాథమిక దశలో క్యాన్సర్ లక్షణాలు గమనించడానికి ఆస్కారం ఏర్పడుతుందని తద్వారా ఉదయానంద క్యాన్సర్ ఆసుపత్రిలో వారికి అవసరమైన క్యాన్సర్ చికిత్సలు అందించడానికి ఈ క్లినిక్ దోహదపడుతుందన్నారు. డాక్టర్ నాగ సుదర్శన రెడ్డి మాట్లాడుతూ క్యాన్సర్ ను ప్రాథమిక దశలో గుర్తిస్తే,శస్త్ర చికిత్సల ద్వారా, రేడియేషన్ థెరపీ, మెడికల్ థెరపీ చికిత్సలు ఏది అవసరమైతే అది అందివ్వడం ద్వారా క్యాన్సర్ బారి నుండి తప్పించుకోవడానికి ఆస్కారం ఉంటుందన్నారు. క్యాన్సర్ చికిత్సలు రాష్ట్ర ప్రభుత్వ డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవలో పేదలకు ఉచితంగా అందుబాటులో ఉన్నాయని అన్నారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఉదయానందా ఆసుపత్రి డైరెక్టర్ లు పరమేశ్వర రెడ్డి, రామకృష్ణారెడ్డి,నంద్యాల వైద్యులు పాల్గొని డాక్టర్ నాగ సుదర్శన రెడ్డి డాక్టర్ సుష్మితులను అభినందించారు.

# మహానందిలో ఘనంగా సీఎం చంద్రబాబు జన్మదిన వేడుకలు





**మహానంది, ఏప్రిల్ 20,( రిపబ్లిక్ న్యూస్)**
మహానందిలో సోమవారం సీఎం చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. మహానందిలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు సీఎం చంద్రబాబు 76వ జన్మదిన సందర్భంగా మండల టిడిపి నాయకులు ఆధ్వర్యంలో కేక్ కటింగ్ చేసి శు భాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా టిడిపి నాయకులు పలువురు మాట్లాడుతూ ప్రజల కష్టసుఖాల్లో ఎల్లప్పుడూ ముందుండి స్పందించే నాయకత్వం, పారదర్శకతతో కూడిన పరిపాలన, భవిష్యత్తును ముందుగానే అంచనా వేసే దూరదృష్టి వంటి విశిష్ట లక్షణాలు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడిని ప్రత్యేక నాయకుడిగా నిలబెట్టాయని పేర్కొన్నారు. ఆయన ఆశయాలు, అభివృద్ధి పట్ల ఉన్న అంకితభావం నేటి తరం నాయకులకు స్ఫూర్తిదాయకమని తెలిపారు. అమరావతికి శాశ్వత చట్టబద్ధత కల్పించడంలో చంద్రబాబు పాత్ర కీలకమని కొనియాడారు. దేశ రాజకీయాల్లో ఆయన ఒక విజినరీ లీడర్ అని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో మండల కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# శ్రీ గురు రాజ ఇంటర్నేషనల్ స్కూల్ ప్రాంగణంలో బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావు చే గోశాల ప్రారంభోత్సవం





**నంద్యాల ఏప్రిల్ 20 (రిపబ్లిక్ న్యూస్) :**
గురు రాఘవేంద్ర విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ పి.దస్తగిరి రెడ్డి ఆధ్వర్యంలో బాబా నగర్ నందు గల శ్రీ గురురాజా ఇంటర్నేషనల్ స్కూల్ ప్రాంగణంలో ప్రవచన చక్రవర్తి, బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావు గురు రాఘవేంద్ర గోశాలను ప్రారంభించారు. సోమవారం ఉదయం చాగంటి కోటేశ్వరరావు సతి సమేతంగా స్కూల్ ప్రాంగణానికి విచ్చేసి, పురోహితుల సమక్షంలో దస్తగిరి రెడ్డి గారి కుటుంబ సభ్యులు గోశాలను శాస్త్రోక్తంగా పూజలు చేశారు. చాగంటి కోటేశ్వరరావు స్కూల్ ప్రాంగణంలోని సరస్వతి కళామతల్లి విగ్రహానికి పూలమాలవేసి, వందన సమర్పణ గావించారు. అనంతరం ఎలక్ట్రికల్ వాహనం నందు స్కూల్ క్యాంపస్ వీక్షించారు .నేటితరం చిన్నారులకు అన్ని వసతులతో కూడినటువంటి పాఠశాల... ప్రకృతి ఒడిలో రనగొన ధ్వనులు లేని ప్రశాంతమైన వాతావరణం లో చాలా అద్భుతంగా ఉందని ప్రశంసించారు. ప్రాంగణంలో గోశాలను ఏర్పాటు చేయడం ఎంతో పవిత్రతచేకూరుతుందని, అన్ని శుభాలు జరుగుతాయని తెలిపారు.చైర్మన్ కి అభినందనలు తెలిపారు. విద్యా సంస్థల డైరెక్టర్లు పి మౌలాలి రెడ్డి గారు, షేక్షావల్ రెడ్డి గురువర్యులు చాగంటి కోటేశ్వరరావు కి పూలమాల, శాలువాతో సత్కరించి జ్ఞాపికను అందజేశారు.

# రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు 76వజన్మదినం సందర్భంగా చీరల పంపిణీ



**బేతంచెర్ల ప్రతినిధి ,ఏప్రిల్ 20 ,(ప్రజా రిపబ్లిక్ న్యూస్)**
ఆంధ్ర రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 76వ జన్మదినాన్ని పురస్కరించుకొని బేతంచర్ల మండలం గోరుమానుకొండ గ్రామ సమీపంలో ఉన్న ఎం జె పి ఏపీ బీసీ డబ్ల్యూ రెసిడెన్షియల్ స్కూల్ నందు గోరుమానకొండ తెలుగుదేశం పార్టీ భూత్ ఇంచార్జ్ జి. వీరాంజనేయులు ఆయన భార్య జి. మహేశ్వరి ఎం జె పి స్కూల్ లో వంట మరియు పారిశుద్ధ్య సిబ్బందికి సోమవారం వారి చేతులమీదుగా చీరల పంపిణీ చేశారు. వారు అందరూ కలిసి ఆంధ్ర రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి జన్మదిన శుభాకాంక్షలు శుభాకాంక్షలు తెలిపారు

# దార్శనికుడు చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉండడం అదృష్టం

**-భూమా బ్రహ్మం**





**నంద్యాల ఏప్రిల్ 20( రిపబ్లిక్) :**
తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు జన్మదినం సందర్భంగా నంద్యాల పట్టణంలోని నంద్యాల మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానంద రెడ్డి కార్యాలయంలో ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించారు. భూమా బ్రహ్మానంద రెడ్డి ఆధ్వర్యంలో నంద్యాల టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానుల సమక్షంలో కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించి ఉత్సాహంగా జన్మదినాన్ని జరుపుకున్నారు.ఈ సందర్భంగా భూమా బ్రహ్మానంద రెడ్డి మాట్లాడుతూ... సంక్షోభంలో కూడా అవకాశాలు సృష్టించుకోవడం అంటే ఏమిటో చూపించిన నాయకుడు చంద్రబాబు నాయుడు అని అన్నారు. ఆయన ముందుచూపుతో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో హైటెక్ సిటీ నిర్మాణం చేసి అభివృద్ధికి కొత్త దిశ చూపించారని పేర్కొన్నారు.గత పాలకుల విధానాల వల్ల రాష్ట్రం ఎదుర్కొన్న సమస్యలను ప్రస్తావిస్తూ, నేడు ఆంధ్రప్రదేశ్‌కు ఏకైక రాజధాని అమరావతి అని భారత ప్రభుత్వం ద్వారా చట్టబద్ధత కల్పించిన నాయకుడు చంద్రబాబు నాయుడు గారేనని తెలిపారు. రాష్ట్రానికి పెట్టుబడులు ఆకర్షించడం, పరిశ్రమలను తీసుకురావడం తద్వారా రాష్ట్ర యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు సృష్టించడం ద్వారా అభివృద్ధి దిశగా రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళ్తున్న దూరదృష్టి కలిగిన నాయకుడు దార్శనికుడు మన రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా ఉండడం మన అదృష్టం అని కొనియాడారు.రాష్ట్ర ప్రజలు పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ, ఆంధ్రప్రదేశ్‌ను అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని, లోటు బడ్జెట్ లో ఉన్న రాష్ట్రాన్ని పాలిస్తూ ఎన్నో ఆర్థిక ఇబ్బందులు ఉన్న రాష్ట్ర ప్రజలకు సంక్షేమ పథకాలకు ఎక్కడ లోటురాకుండా అందిస్తున్నారని ప్రశంసించారు.ఈ సందర్భంగా ఆయనకు హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఆయన నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని, భవిష్యత్తులో మరెన్నో ఉన్నత పదవులను అధిరోహించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో నంద్యాల నియోజకవర్గానికి చెందిన టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొని కేక్ కటింగ్ చేసి, ఒకరికొకరు కేక్ తినిపించుకుంటూ వేడుకలను ఘనంగా నిర్వహించారు.

# బసవేశ్వరుని బోధనలు స్ఫూర్తిదాయకం

**.ఎంపీ బస్తిపాటి నాగరాజు**



**కర్నూలు ప్రతినిధి, ఏప్రిల్ 20,(ప్రజారిపబ్లిక్ న్యూస్)**
మహాత్మ బసవేశ్వరుని బోధనలు స్ఫూర్తిదాయకమని, కులవ్యవస్థ నిర్మూలనకు ఆయన ఎనలేని కృషి చేసారని ఎంపీ బస్తిపాటి నాగరాజు అన్నారు.బసవేశ్వర స్వామి జయంతి సందర్భంగా నగరంలోని బసవ సర్కిల్ లో గల ఆయన విగ్రహనికి ఎంపీ పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బసవేశ్వర స్వామి సమసమాజ స్థాపన కోసం పోరాటం చేసి అన్ని వర్గాలను అన్ని మతాలను సమానంగా చేశారన్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో వీర శైవ లింగయాత్ లు పాల్గొన్నారు

# ప్రజల సమస్యలు త్వరగా పరిష్కరిస్తాం

**-తహసీల్దార్ నాగమణి**




**బేతంచెర్ల ప్రతినిధి,ఏప్రిల్ 20,(ప్రజా రిపబ్లిక్ న్యూస్)** ప్రముఖ పారిశ్రామిక కేంద్రమైన బేతంచర్ల పట్టణంలోని సోమవారం రోజు తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ నాగమణి, ఎంపీడీవో ఫజల్ రహమాన్, మున్సిపల్ కమిషనర్ హరి ప్రసాద్ ఆధ్వర్యంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల అధికారులు మాట్లాడుతూ... ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో ప్రజల, రైతుల నుండి వచ్చిన అర్జీలను క్షేత్రస్థాయిలో పరిశీలించి, వాటిని వేగవంతంగా పరిష్కరిస్తామని వారన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో పరమేశ్వర రెడ్డి, ఏవో విజయ్ కుమార్, ఎంఈఓ 2 అబ్రహం, ఈ ఓ ఆర్ డి మల్లికార్జున, ఏపీఎం మధు, ఏ పీ ఓ విజయ రాణి మరియు ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు

# ఎంపీ బస్తిపాటి నాగరాజు కార్యాలయంలో ఘనంగా సీ.ఎం చంద్రబాబు జన్మదిన వేడుకలు

**కేక్ కట్ చేసి సీ.ఎం కి విషెస్ తెలిపిన ఎంపీ నాగరాజు**



**కర్నూలు ప్రతినిధి,**
**ఏప్రిల్ 20,(ప్రజా రిపబ్లిక్ న్యూస్)**
కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు కార్యాలయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 76వ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి.. వేడుకల్లో భాగంగా కేక్ కట్ చేసిన ఎంపీ నాగరాజు, సీ.ఎం కి బర్త్ డే విషెస్ తెలిపారు...ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాజధానిగా అమరావతికి శాశ్వత చట్టబద్ధత కల్పించడంలో ముఖ్యమంత్రి చంద్రబాబు అత్యంత కీలకమైన మరియు చారిత్రాత్మకమైన చొరవ చూపారని, రాజధాని మార్పునకు సంబంధించి భవిష్యత్తులో ఎలాంటి అనిశ్చితి లేకుండా ఉండటానికి ఆయన జాతీయ స్థాయిలో పటిష్టమైన చర్యలు తీసుకున్నారన్నారు.. ఇక గత వైసీపీ ప్రభుత్వ హయాంలో విధ్వంసానికి గురైన రాష్ట్రాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి పరిచేందుకు చంద్రబాబు అహర్నిశలు కృషి చేస్తున్నారన్న ఎంపీ, చంద్రబాబు సంపూర్ణ ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని, ఆయన ప్రజా సేవలో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు..ఈ కార్యక్రమంలో రాష్ట్ర కురువ కార్పొరేషన్ డైరెక్టర్ రామకృష్ణ, దిశ కమిటీ సభ్యులు దేవశంకర్, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు



# డయాలసిస్ మహిళకు అండగా నిత్య సురభి ట్రస్ట్

## రెండు నెలల నిత్యావసరాల అందజేత

- మానవత్వానికి నిదర్శనం పుట్టినిల్లు ఆశ్రమం -ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ నిర్మల మురళి



**అనంతపురం సంక్షేమం, ఏప్రిల్ 20, (రిపబ్లిక్ న్యూస్):**
అక్షయ తృతీయా సందర్భంగా మానవత్వాన్ని చాటుతూ నిత్యసురభి చారిటబుల్ ట్రస్ట్, పుట్టినిల్లు ఆశ్రమం ఆధ్వర్యంలో డయాలసిస్‌తో బాధపడుతున్న మహిళకు నిత్యావసర సరుకులు అందజేశారు. ట్రస్ట్ చైర్‌పర్సన్ డాక్టర్ ఎస్. నిర్మలమురళి ఆధ్వర్యంలో బుక్కరాయసముద్రం మండలం వెంకటాపురం గ్రామానికి చెందిన శివలక్ష్మి కుటుంబానికి రెండు నెలలకు సరిపడా సరుకులు పంపిణీ చేశారు. శివలక్ష్మి గత రెండేళ్లుగా మూత్రపిండాల వ్యాధితో బాధపడుతూ, అనంతపురం ప్రభుత్వ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో ఎనిమిది నెలలుగా చికిత్స పొందుతోంది. కూలీ పనులు చేస్తూ జీవనం సాగించే ఈ కుటుంబ పరిస్థితిని తెలుసుకున్న ట్రస్ట్ సభ్యులు ముందుకొచ్చి సహాయం అందించారు. ఆదర్శనగర్‌లోని పుట్టినిల్లు ఆశ్రమంలో జరిగిన కార్యక్రమంలో శివలక్ష్మి, ఆమె భర్త ఓబులేసుకు నిత్యావసర సరుకులను అందజేశారు. ఈ సందర్భంగా నిర్మలమురళి మాట్లాడుతూ, కూలీ కుటుంబాల్లో ఇలాంటి ఆరోగ్య సమస్యలు రావడం బాధాకరమని పేర్కొన్నారు. ఎలాంటి పరిస్థితుల్లోనైనా ధైర్యంగా ఉండాలని, ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సూచించారు. అక్షయ తృతీయానదానం విశేష ఫలితాన్ని ఇస్తుందని, సామర్థ్యం ఉన్నవారు పేదలను ఆదుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మండల కేంద్రంమైన పాములపాడులో ఘనంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడి 76వ జన్మదిన వేడుకలు





**పాములపాడు ఏప్రిల్ 20 రిపబ్లిక్ న్యూస్:-** మండల కేంద్రంమైన పాములపాడులో తెలుగుదేశం పార్టీ అధినేత, నవ్యాంధ్రప్రదేశ్ నిర్మాత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడి 76వ జన్మదినాన్ని పురస్కరించుకొని తెలుగుదేశం పార్టీ మండల నాయకులు క్లస్టర్ ఇంచార్జి బండ్లమూరి. వేంకటేశ్వర రావు, పాములపాడు సొసైటీ ఛైర్మెన్ రాయపాటి గోవిందు, తెలుగుయువత మండల అధ్యక్షుడు షేక్. కరీంబాష, జూటూరు నాయకులు నాయిని మధు, టి ఎన్ టి యుసి మండల అధ్యక్షుడు జడల నాగరాజు లు కార్యకర్తలతో కలిసి కేక్ ను కటింగ్ చేసి, ఒకరికి ఒకరు తినిపించుకొని సంతోషంగా సంబరాలు చేసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా టీడీపీ నాయకులు మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు గురించి, ఆయన చేసిన అభివృద్ధి గురించి కొనియాడారు. ఈ కార్యక్రమంలో సతీష్, లేపాక్షి, శివ శంకర్, మనోహర్, నాగశేషులు, శివ, రాయపాటి మల్లికార్జున, బన్నీ, లక్ష్మీ నారాయణ, వాజీద్ తదితరులు పాల్గొన్నారు.ద

## కూటమి ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యం

### ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం



**గుత్తి ఏప్రిల్ 20 (రిపబ్లిక్ న్యూస్ )**
గుత్తి మండల పరిధిలోని ధర్మపురం గ్రామంలో నూతన నిర్మించిన బీట్ రోడ్డు ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం తనయుడు గుమ్మనూరు ఈశ్వర్ పాల్గొన్నారు. గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు ముందుగా నూతన బీట్ రోడ్డు ప్రారంభించి. ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి కూటమి ప్రభుత్వంతోనే సాధ్యం అవుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తాహసిల్దార్ పుణ్యవతి,ఎంపిడివో ప్రభాకర్ నాయక్, మార్కెట్ యార్డ్ చైర్మన్ ప్రతాప్ పట్టణ అధ్యక్షుడు ఎం.కె చౌదరి మండల అధ్యక్షుడు లక్ష్మీ రంగయ్య శ్రీనివాసులు రాజా రమేష్ భరత్ నరసింహులు మాజీ సర్పంచ్ శ్రీనివాస్ చౌదరి వీరాంజనేయులు ఆనంద్ రామచంద్ర రామాంజనేయులు తదితురులు పాల్గొన్నారు

## రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్ కు ఘన స్వాగతం



**అనంతపురం కార్పొరేషన్, ఏప్రిల్ 20,(రిపబ్లిక్ న్యూస్):**ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్ కె.ఎస్. జవహర్ జిల్లా పర్యటనలో భాగంగా విచ్చేసిన సందర్భంగా అనంతపురము లోని రోడ్లు, భవనాల శాఖ అతిథి గృహమునకు సోమవారం రాత్రి 8 గంటలకు చేరుకున్నారు. మడకశిర శాసనసభ్యులు, టీటీడీ బోర్డు మెంబర్ ఎమ్. ఎస్ .రాజు ,అనంతపురం రెవెన్యూ డివిజనల్ అధికారి కేశవ నాయుడు, డి.ఎస్.పి శ్రీనివాసరావు ,జిల్లా సాంఘిక సంక్షేమ సాధికారత శాఖ అధికారి కుష్బూ కొఠారి , ఎస్సీ కార్పొరేషన్ ఈడీ కుముదా, పుష్పగుచ్చాలను అందజేసి ఘనంగా స్వాగతం పలికారు. ఈకార్యక్రమంలో అంబేద్కర్ గురుకుల పాఠశాలల జిల్లా కోఆర్డినేటర్ జయలక్ష్మి అనంతపురం తహసిల్దార్ రాజా, రెవెన్యూ ఇన్స్పెక్టర్ యువతేజ , ఏ ఎస్ డబ్ల్యూలు రాము నాయక్ రామ్మోహన్ శ్రీనివాసులు , వివిధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మహానేత నారా చంద్రబాబు నాయుడు 76 వ జన్మదిన వేడుకలు

## రాష్ట్ర కార్మిక సంక్షేమ శాఖ బోర్డు చైర్మన్ వెంకట శివుడు యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా సంబరాలు






**గుత్తి ఏప్రిల్ 20 (రిపబ్లిక్ న్యూస్)**
ఏపీ ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు జన్మదిన సందర్భంగా రాష్ట్ర కార్మిక సంక్షేమ శాఖ బోర్డు చైర్మన్ వెంకట శివుడు యాదవ్ ఆధ్వర్యంలో గుత్తి పట్టణం క్యాంపు కార్యాలయం నందు మరియు గుత్తి పట్టణం అన్న క్యాంటీన్ నందు గుత్తి మండలం టీడీపీ నాయకులు కార్యకర్తలు తో పాల్గొని కేక్ కటింగ్ చేసి పెద్ద ఎత్తున సంబరాలు చేసుకోవడం జరిగింది.
ఈ సందర్భంగా వెంకట శివుడు యాదవ్ మాట్లాడుతూ.
ఈ రాష్ట్ర వ్యాప్తంగా ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి జన్మదిన సందర్భంగా 269 అన్న క్యాంటీన్ లో ఉచిత భోజనం అందచెయ్యడం జరుగుతుంది అని తెలపడం జరిగింది.. స్వయంగా పేదలకు వడ్డించి వారితో కలిసి భోజనం చెయ్యడం జరిగింది.
కూటమి ప్రభుత్వం అధికారం లోకి రాగానే ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు 21 నెలలోనే అనేక అభివృద్ధి పనులు చేయడం జరిగింది.
ఎన్నికల సమయంలో చెప్పిన మాట ప్రకారం 3000 పెన్షన్ ను 4000 కి పెంచి అవ్వ , తాతలకు పెద్ద కొడుకు గా పెద్ద కొడుకు గా ప్రతి నెల నెల ఇంటి వద్దకే పెన్షన్ పంపిణీ చెయ్యడం జరుగుతోంది
మహిళలకు పెద్ద పీట వేసిన నాయకుడు మన నారా చంద్రబాబు నాయుడు
ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేసిన శ్రమజీవి దేశంలోనే తొలిసారిగా పరిపాలనలో సాంకేతికతను ప్రవేశపెట్టి “డిజిటల్ గవర్నెన్స్” కు నాంది పలికిన నాయకుడఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి పల్లా సాంబయ్య , గుత్తి మండల కార్యదర్శి సుంకన్న ,గుత్తి మండల తెలుగు యువత మండల అధ్యక్షులు కిట్ట యాదవ్, మాజీ పట్టణ అధ్యక్షులు నరేంద్ర చౌదరి, మోడల్ స్కూల్ చైర్మన్ పవన్ యాదవ్, ఎస్సీ సెల్ టౌన్ అధ్యక్షులు క్రిష్ణ గోపాల్,టీడీపీ సీనియర్ నాయకులు సుధాకర్ నాయుడు,డాక్టర్ నాగేంద్ర , చాంద్ బాషా , సుకూర్ ,కుళ్ళయప్ప, భాస్కర్ యాదవ్ ,సుంకన్న ,అంజి,కొత్తపేట రాము, జూటూరు రామాంజనేయులు,నరేష్ నాయుడు , వెంకటేష్ నాయుడు, మల్లికార్జున నాయుడు, మాబు, సాదిక్ ,ఆదిశేషు, శ్రీనాథ్, నిజం, రామాంజీ, సునీల్, పుల్లయ్య ,తదితరులు పాల్గొన్నారు.

# ఓంకారంలో అదృశ్యమైన మహిళ మృతి

**బండి ఆత్మకూరు, ఏప్రిల్ 20, (రిపబ్లిక్ న్యూస్):-**
నల్లమల అటవీ ప్రాంతంలోని ఓంకార క్షేత్రంలో ఆదివారం అదృశ్యమైన మహిళ సోమవారం రోజున శవమై కనిపించింది. ఎస్ఐ జగన్మోహన్ తెలిపిన వివరాల ప్రకారం కడప జిల్లా, పొద్దుటూరు పట్టణానికి చెందిన జింకల లక్ష్మీదేవి 62 అనే వృద్ధురాలు ఓంకార సిద్దేశ్వర స్వామి వారి దర్శనం కోసం మరో ఇద్దరు మహిళలతో కలిసి ప్రత్యేకంగా ఆటో తీసుకొని క్షేత్రానికి వచ్చి స్వామివారినీ దర్శించుకున్నారు. అనంతరం శ్రీకాశిరెడ్డి నాయన ఆశ్రమంలో భోజనం చేసి అక్కడ నుంచి కనిపించకుండా పోయింది. కుటుంబ సభ్యులు పోలీసులు ఎంత వెతికినా ఆమె ఆచూకీ లభించకపోవడంతో కేసు నమోదు చేసి పోలీసులు దర్యాప్తు చేపట్టారు. ఈ క్రమంలో నంద్యాల రూరల్ సీఐ శ్రీనివాసరెడ్డి నేతృత్వంలో ఎస్సై జగన్మోహన్ 8 మంది పోలీస్ కానిస్టేబుల్లతోపాటు 15 మంది అటవీ శాఖ సిబ్బందిని వెంటపెట్టుకుని డ్రోన్ సాయంతో తెలుగు గంగా కాల్వ వెంట ముమ్మర గాలింపు చర్యలు చేపట్టారు. ఈ క్రమంలో లక్ష్మీదేవి తెలుగు గంగ ప్రధాన కాలువలో ప్రమాదవశాత్తు పడి మృతి చెందినట్లు ఎస్సై తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి పోస్టుమార్టం పూర్తయిన తర్వాత కుటుంబ సభ్యులకు అప్పగించారు. అయితే ఆమె ఒంటి పైన ఉన్న సుమారు 12 తులాల బంగారు నగలను ఆమె కూతురు అరుణకు అప్పగించినట్లు ఎస్సై వివరించారు. మృతురాలి కూతురు అరుణ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు ఎస్సై వెల్లడించారు.


మృతదేహాన్ని పరిశీలిస్తున్న సిఐ శ్రీనివాసరెడ్డి ,ఎస్సై
మృతురాలు లక్ష్మీదేవి ఫైల్ ఫోటో

# పోలీస్ “ప్రజా సమస్యల పరిష్కార వేదిక“ కార్యక్రమానికి 106 ఫిర్యాదులు

**విచారణ జరిపి ఫిర్యాదుదారులకు చట్ట పరిదిలో న్యాయం చేస్తాం -జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్**

**నంద్యాల క్రైం, ఏప్రిల్ 20, (రిపబ్లిక్ న్యూస్):** పట్టణంలోని బొమ్మలసత్రం వద్ద గల జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన “ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసల్ సిస్టం) కార్యక్రమంలో నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ ఫిర్యాదిదారుల నుంచి 106 ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ఫిర్యాదుదారులతో జిల్లా ఎస్పీ స్వయంగా మాట్లాడి ఫిర్యాదులపై పూర్తిస్థాయి విచారణ జరిపి పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. చట్ట పరిధిలో చట్టపరంగా ఉన్న సమస్యలకు తక్షణమే పరిష్కారం చూపాలని, నిర్ణీత గడువు లోపల ఫిర్యాదులను పరిష్కరించాలని, ఫిర్యాదులు పునరావృతం కాకుండా చూడాలని,ఫిర్యాదుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించరాదని సంబంధిత అధికారులను ఆదేశించారు.



**ఫిర్యాదులలో కొన్ని**

1).నంద్యాల కు చెందిన భవనాసి సత్యం మా గూడెంనకు వచ్చి 60 నెలలు డబ్బులు కడితే నంద్యాలలో మీకు ఫ్లాట్స్ రిజిస్ట్రేషన్ చేసి ఇస్తానని నమ్మించి మొత్తం డబ్బులు కట్టిన తర్వాత రిజిస్ట్రేషన్ చేయకుండా బెదిరిస్తున్నాడని నాకు న్యాయం చేయండని శిరివెళ్ల మండలం పచ్చర్ల గూడెం కు చెందిన జమ్మన్న జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేశారు.

2).బేతంచెర్ల మండలం కొలుములపల్లి గ్రామంలో నాకు వారసత్వపు నుంచి సంక్రమించిన పొలంనకు వెళ్లకుండా కొంతమంది వ్యక్తులు రస్తా పూడ్చి అడ్డంకులు కలగజేస్తున్నాడని నాకు న్యాయం చేయండని కొలుములపల్లి గ్రామానికి చెందిన రామిరెడ్డి జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేశారు.

3).నంద్యాల పట్టణం నూనెపల్లె గ్రామంలోని నా ఆస్తి విషయంలో నన్ను మోసం చేసిన శివనాగిరెడ్డి, గోపాల్, క్రాంతి కుమార్ లపై చర్యలు తీసుకొని నాకు న్యాయం చేయండని కోవెలకుంట్ల పట్టణం గాంధీనగర్ కు చెందిన వసుధరాణి జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేశారు.

# తమిళనాడు ఎన్నికల ప్రచారంలో సీఎం చంద్రబాబు

**పుట్టినరోజున కృష్ణగిరి జిల్లా తళ్లిలో భారీ బహిరంగ సభ**

**డబుల్ ఇంజిన్ సర్కారుతోనే అభివృద్ధి సాధ్యమని స్పష్టీకరణ**

**ఎన్డీయే కూటమి అభ్యర్థులను గెలిపించాలని ప్రజలకు పిలుపు**

**అధికార డీఎంకే ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో విమర్శలు**




**ఏప్రిల్ 20, (రిపబ్లిక్ న్యూస్):**
ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి, టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు తమిళనాడు ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. సోమవారం తన 76వ పుట్టినరోజున ఆయన కోయంబత్తూరు, కృష్ణగిరి జిల్లా తళ్లి నియోజకవర్గంలో ఎన్డీయే కూటమి తరఫున ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికార డీఎంకే ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించిన చంద్రబాబు, డబుల్ ఇంజిన్ సర్కారుతోనే సమగ్రాభివృద్ధి సాధ్యమని స్పష్టం చేశారు. తళ్లిలో నిర్వహించిన బహిరంగ సభకు ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. జనం భారీగా తరలిరావడంతో చంద్రబాబు ఉత్సాహంగా ప్రసంగించారు. చంద్రబాబు పుట్టినరోజు కావడంతో కొందరు అభిమానులు, కార్యకర్తలు ‘హ్యాపీ బర్త్ డే సీబీఎన్ సర్‘ అనే ప్లకార్డులు ప్రదర్శించి ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ.. తమిళనాడులో మార్పు రావాలంటే ఎన్డీయే కూటమి అధికారంలోకి రావాలని పిలుపునిచ్చారు. కేంద్రంలో, రాష్ట్రంలో ఒకే కూటమి ప్రభుత్వం ఉంటే అభివృద్ధి వేగవంతం అవుతుందని తెలిపారు. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్‌లో జరుగుతున్న అభివృద్ధి డబుల్ ఇంజిన్ సర్కారు వల్లే సాధ్యమైందని ఆయన ఉదాహరించారు. తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో చంద్రబాబు రెండు రోజుల పర్యటన చేపట్టారు. ఏప్రిల్ 23న పోలింగ్ జరగనుండగా, 21వ తేదీతో ప్రచారం ముగియనుంది. తన పర్యటనలో భాగంగా ఆయన మంగళవారం మధురై, సాతూర్ ప్రాంతాల్లో ప్రచార కార్యక్రమాల్లో పాల్గొంటారు.



# కోర్టు ఆర్డర్ ధిక్కరణ




## భూమిలోకి వెళితే నరుకుతా ... రు
## మండల తాసిల్దార్ బెదిరింపు
## దళితుల భూములపై మ్యుటేషన్ అడ్డగింపు
## కలెక్టర్ కు చెప్పుకో .. ఆయన చేస్తారా
## ఇది తాసిల్దార్ దుహంకార తెగింపు



**రిపబ్లిక్ క్రైమ్, ఏప్రిల్ 20, అనంతపురం**
దళితులకు వారసత్వంగా వచ్చిన భూమిని కొందరు అక్రమార్కులు ఫేక్ డాక్యుమెంట్లను సృష్టించి వెబ్ ల్యాండ్ లో నమోదు చేసుకున్నారు. కాసులకు కక్కుర్తి పడిన రెవెన్యూ అధికారులు అక్రమార్కులకు అప్పనంగా కట్టబెట్టారు. తరతరాలుగా వారసత్వంగా వచ్చిన దళితుల భూమికే దిక్కు లేదు. రెవెన్యూ అధికారులు మొత్తం దౌర్జన్య పరులకే కొమ్ముకాస్తున్నారు. దీంతో యదేచ్ఛగా లక్షల రూపాయలను దండుకుంటున్నారు. దీంతో భూ హక్కుదారులకు న్యాయం చేయాల్సిన అధికారులు చేతులెత్తేశారు. మండల తహసిల్దార్ కార్యాలయాల చుట్టూ ఏళ్ల తరబడి తిరుగుతున్నప్పటికీ కూడా దళితులకు న్యాయం జరగకపోగా...న్యాయం కోసం పోరాడే వ్యక్తులు అకాల మరణం చెందుతున్నారు. దీంతో ఆ కుటుంబాలలోని యజమానులు మరణించడం వల్ల వందల కుటుంబాలు వీధిన పడుతున్నారు. దీంతో ఆర్థికంగా నష్టపోవడమే కాక కుటుంబ పెద్దదిక్కును కోల్పోయే పరిస్థితి ఏర్పడింది. అయినప్పటికీ రెవిన్యూ అధికారులలో చలనం లేకపోవడం గమనార్హం.

### ఫేక్ పట్టాదార్ పాసు పుస్తకాలను చేసుకున్న వారిపై చర్యలు

తాతల ఆస్తి భాగ పరిష్కారాలు చేసి ఇవ్వకపోవడంతో ఉరుమల వెంకటేశ్వర్లు తండ్రి ఉరుమల తిమ్మయ్య ఓ.ఎస్ 122/94లో సివిల్ కోర్టుకు వెళ్లడం జరిగింది. ఈ పి నంబర్ 58/2017. గత 26 సంవత్సరాలుగా కోర్టు చుట్టూ తిరగడం జరిగింది. 9/11/2017 న సివిల్ కోర్టు ఆర్డర్ ఇచ్చింది. వాటి అనంతరం 24/5 2020 సంవత్సరమున ఉరమల వెంకటేశ్వర్లు చనిపోవడం జరిగింది. ఆ తరువాత ఉరుముల శశికళ 2020 నుంచి ఆమె వారసుడు తాసిల్దార్ కార్యాలయాల చుట్టూ చెప్పులు అరిగేలా తిరుగుతున్నారు. 2017లో సివిల్ కోర్టు ఆర్డర్ ఇచ్చిన తర్వాత మండల తాసిల్దార్ ఫేక్ పట్టాదార్ పాసు పుస్తకాలను చేసుకున్న వారిపై చర్యలు తీసుకొని వెబ్ ల్యాండ్ నందు వాటిని తొలగించి... తిరిగి ఉరుముల శశికళ పేరు మీద వెబ్ ల్యాండ్ లో పేరు నమోదు చేసి. వన్ బె అడంగల్ పట్టాదారు పాడు బుక్ లు కోర్ట్ ఆర్డర్ మేరకు ఇవ్వాల్సి ఉంది. అయితే మండల్ తాసిల్దార్ కోర్టు ఆర్డర్ ను ధిక్కరిస్తోంది. అలాగే ఆర్డీవో ఉత్తర్వులను ధిక్కరించి భూ ఆక్రమణదారులతో పంచాయతీ చేసుకో ... లేదంటే వాళ్లు నిన్ను నరుకుతారు అంటూ బెదిరింపులకు దిగుతోంది.
కోర్టు ఆర్డర్ ఇచ్చినంత మాత్రాన నేను చేయాల్సిన అవసరం లేదు అంటూ తాసిల్దార్ హుకుం జారీ చేసింది. కోర్టు ఆర్డర్ ఇస్తే కోర్టును చేయమను మరి నా దగ్గరికి ఎందుకు వచ్చావు అంటూ నీకు చేతనైంది చేసుకోపో అంటూ వ్యంగంగా మాట్లాడుతోంది. ఫేక్ పట్టాదారు పాసు పుస్తకాలు ఎవరైతే చేసుకున్నారో వారి పేర్లను వెబ్ లాండ్ లో తొలగించి.... నిజమైన ఊహ కుదారులకు వెబ్ ల్యాండ్ ద్వారా వారి పేర్లను నమోదు చేసి ఈ పట్టాదారు (డిజిటల్ ) పాసు పుస్తకాలను మంజూరు చేయాల్సిందిగా సివిల్ కోర్టు ఉత్తర్వులు ఇచ్చింది. వాటి మేరకు గుంతకల్ ఆర్డీవో ప్రొసీడింగ్స్ ఆర్డర్ ఇచ్చారు. అయితే మండల తాసిల్దారు సివిల్ కోర్టు ఆర్డర్ను ధిక్కరిస్తూ, ఆర్డిఓ ఇచ్చిన ప్రొసీడింగ్స్ ను ధిక్కరిస్తూ వ్యవహరిస్తుండడం గమనార్హం.

### ఆక్రమణదారుల దగ్గరికి వెళ్లి పంచాయతీ చేసుకో

తహసిల్దార్ కార్యాలయం చుట్టూ తిరుగుతూ నీ భర్త చనిపోయాడు. నువ్వు (ఉరుముల శశికళ) కూడా ఎమ్మార్వో కార్యాలయం చుట్టూ తిరుగుతూనే చనిపోయిన కూడా నీ సమస్య పరిష్కారం కాదు అని బహిరంగంగానే బెదిరిస్తోంది. ఒకవేళ మీకు (ఉరుముల శశికళ )కు భూమి వచ్చినప్పటికీ కూడా ఆ భూమిని మీరు చేసుకోలేరు. మీ భూమి పక్కనున్నవారు కచ్చితంగా మిమ్మల్ని నరికేస్తారు కాబట్టి మీరు వెళ్లి వాళ్ళతో మాట్లాడుకోండి అంటూ తాసిల్దార్ బెదిరింపులకు దిగుతోంది
అయితే కోర్ట్ ఆర్డర్ కాదని, ఆర్డీవో ప్రొసీడింగ్స్ కాదని పంచాయతీ చేస్తుంది. కోర్టు, ఆర్డీవో ను కాదని తాసిల్దార్ ఎందుకు అలా వ్యవహరిస్తుందో అర్థం కాని పరిస్థితి ఏర్పడింది. 2018 లో ఆక్రమణదారులు ల్యాండ్ లో ఉండడం వల్ల వాటిని మండల తాసిల్దారు హోల్డ్ లో పెట్టడం జరిగింది. అది తొలగించిన తర్వాత ప్రస్తుతం ఆక్రమణదారుల దగ్గరికి వెళ్లి పంచాయతీ చేసుకోమని హుకుం జారీ చేసింది. శశికళ భర్త వెంకటేశ్వర్లు అయిన మాకు 2017 లో సివిల్ కోర్టు జడ్జిమెంట్ ఆర్డర్ ఇచ్చింది. ఓ ఎస్ నెంబర్ 122/94. ఆర్డిఓ ప్రొసీడింగ్స్ ఆర్డర్ ప్రకారం శశికళ పేరుమీద వెబ్ లాండ్ లో నమోదు చేసి 1బి అడంగల్ ఈ పట్టాదారు పాస్బుక్ మండల తహసీల్దారు వారు ఇవ్వాల్సి ఉంది. అయితే ఏళ్ల తరబడి తాసిల్దార్ కార్యాలయాల్లో చుట్టూ తిప్పుతూ కాలయాపన చేస్తున్నారు. వన్ బి, అడంగల్, పట్టాదారు పాసు పుస్తకాలను మంజూరు చేయాల్సిన తాసిల్దార్ ఏకంగా అక్రమార్కులకు అమ్ముడు పోయింది. దీంతో దళితులకు చెందాల్సిన భూములను అక్రమార్కులకు కట్టబెట్టేందుకు పన్నాగం పన్నింది.

### ఈ పట్టాదారు పాస్తు పుస్తకాలను మంజూరు చేయాలి

గుంతకల్లు మండలం నాగసముద్రం గ్రామ రెవెన్యూ పొలంలోభర్త ఉరుమల వెంకటేశ్వర్లు ( లేట్ ),(రైల్వే ఎంప్లాయిస్ )భార్య ఉరుముల శశికళ వారికి
సర్వే నంబర్ ,200.22.50 ఎకరాలు, సర్వే నంబర్ 269.3.50 ఎకరాలు, సర్వే నంబర్ 414.1.80 ఎకరాలు మొత్తం కలిపి 27.80 ఎకరాల భూమి కలదు. వీరి కుటుంబం గుత్తిలో నివాసం ఉంటున్నారు. వీరికి 2017లో సివిల్ కోర్టు ఆర్డర్ ఇచ్చింది. ఎవరైతే అక్రమార్కులు ఫేక్ పట్టాదారు పాసు పుస్తకాలను పొందారో... వారి పట్టాదారు పాసుపుస్తకాలను రద్దుపరిచి... భూ హక్కుదారులుగా ఉన్న ఉరుమల వెంకటేశ్వర్లు (లేట్) వీరి పేరు మీద వెబ్ లాండ్ లో నమోదు పరిచి.... వన్ బి, అడంగల్, ఈ పట్టాదారు(డిజిటల్) పాస్తు పుస్తకాలను మంజూరు చేయమని సివిల్ కోర్టు ఆదేశించినప్పటికీ.. గుంతకల్లు ఆర్డీవో ప్రొసీడింగ్స్ ఇచ్చినప్పటికీ కూడా వాటిని మండల తాసిల్దార్ ధిక్కరిస్తోంది. కోర్టు ఆర్డర్ ఇచ్చినంత మాత్రాన నేను చేయాల్సిన అవసరం లేదు అని...
మీరు ఏదైతే సివిల్ కోర్టుకు పోయినారో ఆ కోర్టులో తేల్చుకోమని వ్యంగ్యంగా మాట్లాడుతుండడం ఎంతవరకు సమంజసం. కోర్టు ఆర్డర్ అంటే ఆమెకు గౌరవం లేదు. ఆర్డిఓ ఇచ్చిన ప్రొసీడింగ్స్ మీద గౌరవం లేదు. నువ్వు ఎక్కడికి పోయినా చివరికి నా దగ్గరకే రావాలి నీకు భూమిని నేను చేసినప్పటికీ మీరు ఆ భూములకి వెళ్లలేరు వెళితే ఆక్రమణదారులు మిమ్మలను నరుకుతారు అంటూ మండల తాసిల్దార్ బెదిరిస్తోంది. కోర్టు ఆర్డర్ అంటే ఆమెకు లెక్కలేని తనం.

### ఏ తాసిల్దార్ లు కూడా దళితులకు మ్యుటేషన్ చేయలేదు

ఆర్డిఓ ఇచ్చిన ప్రొసీడింగ్స్ కు వ్యతిరేకంగా మండల తాసిల్దార్ పనిచేయడం ఎంతవరకు సమంజసం. అలాగే సివిల్ కోర్టు భూహక్కుదారులు అయిన ఉరుముల వెంకటేశ్వర్లు పేరు మీద కోర్టు ఆర్డర్ ఇచ్చినప్పటికీ వాటిని తుంగలోకి తొక్కుతోంది. గుంతకల్లు మండల తాసిల్దార్ కి కోర్టు ఉత్తర్వుల మీద ఏమాత్రం గౌరవం లేదనే చెప్పవచ్చు. దీంతో తాసిల్దార్ కోర్ట్ ఆర్డర్ ను ధిక్కరిస్తోంది. 30 సంవత్సరాలుగా దళితులు కోర్టు చుట్టూ తిరిగి 2017లో సివిల్ కోర్టు వెంకటేశ్వర్లు పక్షాన తీర్పు వెలువరించింది. అయినప్పటికీ ఏళ్ల తరబడి కార్యాలయాలకు తిరుగుతున్నప్పటికీ కూడా తహసిల్దార్ కార్యాలయాలకు తహసిల్దారులు మారుతున్నారు తప్ప కోర్టు తీర్పు ఇచ్చినప్పటికి కూడా ఏ తాసిల్దార్ లు కూడా దళితులకు మ్యుటేషన్ చేసిన పాపాన పోలేదు.
ధనార్జన దేంగా పనిచేస్తున్న తహసిల్దార్ దళితులనే నెపంతో అక్రమార్కుల చేత దాడి చేయించడానికి పన్నాగం పన్నింది. ఏకంగా 27 ఎకరాల 80 సెంట్లు దళితుల భూమిని అక్రమార్కులకు అప్పనంగా కట్టబెట్టేందుకు కోట్ల రూపాయలకు భేరసారాలు కుదుర్చుకుంది. గుంతకల్ తాసిల్దార్ కార్యాలయం పై ఏసిబి అధికారులు దృష్టి సారించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. గుంతకల్లు ఆర్డీవో ప్రొసీడింగ్స్ ఇచ్చినప్పటికీ వాటిని తుంగలో తొక్కి దళితుల అనే నెపంతోనే వారికి మ్యుటేషన్ చేయడానికి మండల తాసిల్దార్ అనేక రకాలుగా ఇబ్బందులకు గురిచేస్తుంది.

### కలెక్టర్ కు చెప్పుకో పో ... కలెక్టర్ చేస్తాడేమో చూద్దాం

గుంతకల్లు మండల తాసిల్దార్ కలెక్టర్ ను కూడా లెక్క చేయడం లేదు. మీరు కలెక్టర్ దగ్గరికి వెళితే కలెక్టర్ పని చేస్తాడేమో నేను చూస్తా అంటూ బెదిరింపులకు దిగుతుంది. గుంతకల్ ఆర్డీవో ప్రొసీడింగ్స్ ఇచ్చినప్పటికీ కూడా వాటిని అమలు చేయకుండా.. నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. మీరు భూమిలోకి వెళితే ఆక్రమణదారులు మిమ్మలని చంపుతారు అంటూ బెదిరింపులకు దిగుతోంది. ఏకంగా కోట్ల రూపాయలకు బేరసారాలాడి దళితుల భూములను అప్పనంగా కట్టబెట్టేందుకు పన్నాగం పన్నింది ఆమె.
2018 లో ఆక్రమణదారులు ల్యాండ్ లో ఉండడం వల్ల వాటిని మండల తాసిల్దారు హోల్ లో పెట్టడం జరిగింది.
అది తొలగించిన తర్వాత ప్రస్తుతం ఆక్రమణదారుల దగ్గరికి వెళ్లి పంచాయతీ చేసుకోమని హుకుం జారీ చేస్తోంది.
మీ భర్త కార్యాలయాల చుట్టూ తిరిగి తిరిగి చనిపోయాడు మళ్ళీ నువ్వు తిరుగుతున్నావు నువ్వు కూడా చనిపోతావు అంటూ వ్యంగంగా మాట్లాడుతుండడం ఎంతవరకు సమంజసం. భూ హక్కుదారులుగా ఉన్న దళితుల భూములను ఇతరులకు కట్టబెట్టేందుకు లోపాయకారి ఒప్పందాన్ని తాసిల్దార్ కుదుర్చుకున్నారు. వాటి కోసమే కలెక్టర్ కు చెప్పుకోపో కలెక్టర్ చేస్తాడా అంటూ ఏకంగా కలెక్టర్ నే ఉచ్చరిస్తూ మాట్లాడడం నియోజకవర్గంలో చర్చనీయాంశంగా మారింది.

### సమస్యలు లేని భూములకు సమస్యలు సృష్టిస్తున్నారు

జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిగే ప్రజా సమస్యల పరిష్కార వేదికలో జిల్లా జాయింట్ కలెక్టర్ కు భూ హక్కుదారులు సమస్యను విన్నవించారు. 1994లో సివిల్ కోర్టుకు వెళ్లగా 2017లో సివిల్ కోర్టు ఆర్డరు ఇచ్చిందని, వాటి ప్రకారమే వెబ్ ల్యాండ్ లో ఉరుముల శశికళ పేరుమీద నమోదు చేసి వన్ బి, అడంగల్, ఈ పట్టాదారు పాసు పుస్తకాలు మంజూరు చేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ కు భూ హక్కుదారులు ఉరుముల శశికళ తమ అర్జీని అందజేసి విన్నవించుకున్నారు. సివిల్ కోర్టు ఆర్డర్ ఉన్నప్పటికీ కూడా మండల తాసిల్దార్ చేయకుండా కోర్టు ఉత్తర్వులను దిక్కరించిందని తెలిపారు. ఆర్డీవో ప్రొసీడింగ్స్ ఇచ్చినప్పటికీ కూడా వాటిని తుంగలోకి తొక్కి దళితుల అనే నెపంతో తమకు న్యాయం చేయలేదని బాధితులు ఆరోపించారు. వీటిపై జిల్లా జాయింట్ కలెక్టర్ స్పందిస్తూ వీటి పైన తక్షణ చర్యలు తీసుకుంటాం. మండల తాసిల్దారు తో మాట్లాడతాం. కచ్చితంగా మీకు న్యాయం చేస్తామంటూ భూహకుదారులకు భరోసా కల్పించారు. అయితే ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వేల సంఖ్యలో అర్జీదారులు కలెక్టరేట్లో జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్, డిఆర్ఓ ఉన్నతాధికారులకు బాధితులు తమ అర్జునులను వేల సంఖ్యలో సమర్పిస్తున్నారు. అయితే కొందరు రెవెన్యూ అధికారులు సమస్యలు లేని భూములకు సమస్యలు సృష్టించి అక్రమార్చనే ధ్యేయంగా పనిచేస్తున్నారు.
కోర్టు ఆర్డర్ ధిక్కరిస్తున్న మండల తాసిల్దారుపై జిల్లా కలెక్టర్ చర్యలు తీసుకోవలసిన అవసరం ఎంతైనా ఉంది.
జిల్లా కలెక్టర్ గుంతకల్లు తహసిల్దారుపై ఏ మేరకు చర్యలు తీసుకుంటారనేది వేసి చూడాల్సిందే.

### కోట్ల రూపాయలు చేతులు మారాయి

ప్రతి సోమవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో జరిగే ప్రజా సమస్యల పరిష్కార వేదికలో జిల్లా రెవెన్యూ యంత్రాంగం సరిగా పని చేయకపోవడం వల్లే రెవిన్యూలో అధిక సమస్యలు ఉత్పన్నమవుతున్నాయనే చెప్పవచ్చు.
ఏ మండల తాసిల్దార్ కార్యాలయాలలో ఆ తాసిల్దారులు, అధికారులు సక్రమంగా పనిచేస్తే అధిక సంఖ్యలో సమస్యలు తగ్గుతాయని చెప్పవచ్చు. వీఆర్ఏ నుంచి మండల తాసిల్దార్ వరకు జిల్లాలో ప్రతి రెవెన్యూ కార్యాలయాలలో అక్రమార్జనే ధ్యేయంగా కొందరు అధికారులు పనిగట్టుకుని పనిచేస్తున్నారు. దీంతో రైతుల భూములను యదేచ్ఛగా కొల్లగొడుతున్నారు. వాటితో కోట్ల రూపాయలను వెనకేసుకొస్తున్నారు. వీటిపై జిల్లా ఎసిబి అధికారులు దృష్టి సారించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.
జిల్లాలో అక్రమార్జనకు, అక్రమ వసూళ్లకు పాల్పడుతున్న గుంతకల్లు తాసిల్దార్ , ఆమె వ్యక్తిగత సిబ్బందిపై ఏసీబీ అధికారులు దృష్టి సారించాల్సిన అవసరం ఉంది. ప్రజల రక్త మాంసాలను జలగల్లా పీక్కుతింటున్నారు. దీంతో కోట్ల రూపాయలు చేతులు మారాయనే చెప్పకనే చెప్పవచ్చు.
జిల్లా ఎసిబి అధికారులు ఏ మేరకు గుంతకల్ తాసిల్దార్ కార్యాలయం పై దృష్టి సారిస్తారనేది వేచి చూడాల్సిందే.

# హత్య కేసులో నిందితుడు అరెస్ట్

**రిపబ్లిక్ క్రైమ్, ఏప్రిల్ 20, అనంతపురం**
మైనర్ బాలుడి హత్య కేసులో నిందితుడిని పోలీసులు అరెస్టు చేశారు. అనంతపురం రూరల్ పోలీసు స్టేషన్ పరిధిలోని పాములాయి గ్రామ సమీపంలో రెండ్రోజుల కిందట జరిగిన బాలుడి హత్య కేసును పోలీసులు వేగంగా ఛేదించారు. ఈ కేసులో ప్రధాన నిందితుడు చాకలి రామ మోహన్ (27)ను పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు.

**అనుమానంతో విచక్షణారహితంగా దాడి చేసి హత్య**
అనంతపురం రూరల్ సి.ఐ ఎన్ శేఖర్ తెలిపిన వివరాల ప్రకారం...ఈ నెల 18న మధ్యాహ్నం సుమారు 3:30 గంటల సమయంలో పాములాయి సమీపంలోని సిమెంట్ పెల్లల ఫ్యాక్టరీ వద్ద స్థానిక రజక కాలనీకి చెందిన కళ్యాణ్ సాత్విక్ అనే బాలుడు హత్యకు గురయ్యాడు. ముద్దాయి రామ మోహన్ తన భార్యతో బాలుడు సన్నిహితంగా ఉన్నాడనే అనుమానంతో అతనిపై కక్ష పెంచుకున్నాడు. ఈ నేపథ్యంలో... పథకం ప్రకారం బాలుడిని జనసంచారం తక్కువగా ఉన్న ప్రదేశానికి తీసుకెళ్లి, అక్కడ లభ్యమైన సిమెంట్ పెల్లలతో తలపై విచక్షణారహితంగా దాడి చేసి హత్య చేసినట్లు దర్యాప్తులో వెల్లడైంది. ఘటనపై బాలుడి తండ్రి చాకలి సుధాకర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. విశ్వసనీయ సమాచారం మేరకు అనంతపురం రూరల్ సి.ఐ ఎన్. శేఖర్



నేతృత్వంలోని పోలీసులు రాప్తాడు మండలం, కదిరిఅనంతపురం రోడ్‌లోని ఆర్ డి టి స్టేడియం సమీపంలో నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. అనంతరం అతడిని న్యాయస్థానంలో హాజరుపరచగా రిమాండ్ విధించారు. ఈ కేసును ఛేదించడంలో కీలక పాత్ర పోషించిన సి.ఐ ఎన్. శేఖర్, ఎస్.ఐ కె. రాంబాబు, డబ్ల్యూ ఎస్ ఐ కే.చైతన్య స్వరూపిణి, పీసీలు తిమ్మప్ప, జయరాం నాయక్, కె. రాజు లను అనంతపురం రూరల్ డి.ఎస్.పి టి. శ్రీనివాసులు అభినందించారు.

# రోడ్డు ప్రమాదంలో కానిస్టేబుల్ మృతి.

**ఓబులవారిపల్లి ఏప్రిల్ 20 రిపబ్లిక్ న్యూస్.**
మండల కేంద్రం రాజంపేట నుండి చిట్వేలికి డ్యూటీ నిమిత్తం పోలి చెరువు కట్ట మీదుగా వెళుతూ అదుపుతప్పి డివైడర్ ను ఢీకొని సోమవారం కానిస్టేబుల్ సుధాకర్ రాజు మృతి చెందారు,గతంలో రాజంపేట టౌన్ పోలీస్ స్టేషన్లను, మన్నూరు పోలీస్ స్టేషన్లనులో ఆయన పనిచేశారని ఇటీవలే చిట్వేలి పోలీస్ స్టేషన్కు బదిలీ అయ్యారని ఈ నేపథ్యంలో ఈ దుర్ఘటన జరగడం ఆయన స్వగ్రామంలోనూ తోటి కానిస్టేబుళ్లు బ్రిగ్భాంతికి తీవ్ర ఆవేదనకు గురయ్యారు ఆయనకు వయసు సుమారు 56 సంవత్సరాలు ఉంటుందని అన్నారు ఆయనతో పని



చేసిన తోటి పోలీసులు గ్రామస్తులు స్నేహితులు, ఆయన కుటుంబ సభ్యులను కలిసి సానుభూతిని సంతాపాన్ని తెలియజేశారు సుధాకర్ రాజు మరణం ఆయన కుటుంబానికి తీరనిలోటని వారు ఆవేదన వ్యక్తం చేశారు మృతదే హానికి పంచనామా నిర్వహించి అనంతరం పోస్ట్ మార్టం నిమిత్తం రాజంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించామని అన్నారు,

## చంద్రబాబు నాయుడు తోనే రాష్ట్ర అభివృద్ధి : పతిరాజు





**చౌడేపల్లి ప్రతినిధి ఏప్రిల్ 20 రిపబ్లిక్ న్యూస్**

కూటమి ప్రభుత్వ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలోనే రాష్ట్రం సర్వతో ముఖాభివృద్ధి చెందుతుందని నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు మాదిరాజు లక్ష్మణ పతి రాజు అన్నారు సోమవారం ముఖ్యమంత్రి తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలను స్థానిక బస్టాండ్ నందు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా బస్టాండ్ నందు భారీ కేక్ కట్ చేసి అందరికీ పంచిపెట్టారు. అన్నదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు ఈ మేరకు ఆయన ప్రసంగిస్తూ ఆర్థికంగా చితికిపోయిన పరిస్థితిలో కూటమి ప్రభుత్వ రథసారథి నారా చంద్రబాబు నాయుడు సారథ్యంలో రాష్ట్రం అభివృద్ధి దిశగా పయనిస్తోందన్నారు.ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన సూపర్ సిక్స్ అదేవిధంగా ప్రకటించనటువంటి కార్యక్రమాలను పూర్తి చేసిన ఘనత నారా చంద్రబాబు నాయుడుకు దక్కుతుందన్నారు దేశంలోనే ఎక్కడా లేని విధంగా అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి ప్రజలకు చేరువయ్యారన్నారు. నవీన రాజకీయ నాయకులకు ఆయన ఆదర్శప్రాయుడని కొనియాడారు అనంతరం అన్నదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ హరీ రాయల్, తెలుగుదేశం పార్టీ నాయకులు ఆవుల రామచంద్రయ్య ,వేలూరు సుబ్రహ్మణ్యం,కార్తీక్ మురళీధర్, విద్యాసాగర్ ,బోయకొండ పవన్, రామకృష్ణ, శివప్ప , పునీత్ రాజు, కుంచి నరేష్, బోయకొండ గణేష్, తదితరులు పాల్గొన్నారు.

### శాంతిపురం మండలం నంజంపేట గ్రామంలో

# దళితులపై అగ్రకుల దాడి

### న్యాయం చేయండి ప్రభువా అంటున్న దళితులు



**శాంతిపురం రిపబ్లిక్ న్యూస్ ఏప్రిల్ 20**

నంజంపేట దీపోత్సవం సందర్భంగా జరిగిన కబడ్డీ టోర్నమెంట్ లో అదే గ్రామానికి చెందిన మునెప్ప కుమారుడు కిరణ్ రాజేశ్ ఎస్ సి మాల మరియు ఆగ్రామానికి చెందిన శ్రీరాములు కుమారుడు ప్రవీణ్ (బిసి) ఆటకి సంబందించి వివాదం ఏర్పడింది ఇరువురి మధ్య స్వల్ప సంఘర్షణ జరిగింది తర్వాత అదేరోజు రాత్రి 11గంటలకి సదరు శ్రీరాములు భార్య అనిత వారి అన్నదమ్ములతోకలిసి 45మంది నిద్రిస్తున్నకిరణ్ కుటుంబం పై విచక్షణ రహితం గా దాడి చేశారు ఐతే పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేశాము తమకు న్యాయం జరగక పోగా తిరిగి రామ కుప్పం మాజీ మార్కెట్ ఛైర్మెన్ లలిత మురగేష్ పైన సంబంధం లేనటువంటి ఈ కేసులో పోలీస్ స్టేషన్లో పిర్యాదు చేసి కేసు కేసు కట్టడం జరిగింది నిజంగా తన యొక్క ప్రమేయం ఉంది అంటే పూర్వ పరాలనువిచారించి కేసు కట్టడం మంచిదని తను వైసీపీ పార్టీ కి చెందిన వ్యక్తని కక్ష్య కట్టి శిక్షలు వేయటం మంచిది కాదని దయచేసి న్యాయం ఎటువైపు ఉంటే అటు వైపు గా పోలీస్వారు నిర్ణయం తీసుకుని న్యాయం చేయాలని కోరుకుంటున్నాం

## మల్లాపూర్ తహసీల్దారు గా రామచందర్



**మల్లాపూర్ ఏప్రిల్ 20 (రిపబ్లిక్ న్యూస్)**

మల్లాపూర్ మండల నూతన తహసీల్దారు గ కె.రామచందర్ సోమవారం రోజున బాధ్యతలు తీసుకున్నాడు. ములుగు జిల్లా నుంచి డిప్యూటీ తహసీల్దారు గ పదోన్నతి పొంది మల్లాపూర్ తహసీల్దారు గ పూర్తి బాధ్యతలు నిర్వహిస్తున్నట్లు ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటూ రెవెన్యూ సేవలను అందిస్తానని అన్నారు.

## కన్నుల పండుగల బసవ జయంతి





**చౌడేపల్లి ప్రతినిధి ఏప్రిల్ 20 రిపబ్లిక్ న్యూస్** కుల మతాలకు అతీతంగా పోరాడిన యోధుడు మహిళలు అని రంగాలలో ముందుండాలని పోరాటాలు చేసిన ఉద్యమకారుడు 12వ శతాబ్దంలోనే లింగాయత్ ధర్మ సంస్థాపన చేసిన మహోన్నతుడు బసవ జయంతిని కన్నుల పండుగగా నిర్వహించారు. స్థానిక మఠం రవి ఆధ్వర్యంలో ఉదయాన్నే ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి జయంతి వేడుకలు ప్రారంభించారు గణపతి పూజ శివ స్తోత్రాలతో సాంప్రదాయపద్ధంగా పూజాది కార్యక్రమాలు జరిగాయి.నాటి సమాజంలో ఉన్న కులమతాలకు వ్యతిరేకంగా ఆయన పోరాడిన పోరాటాలు ఉద్యమాలను గుర్తు చేశారు. అనంతరం మహిళలు బసవన్నలకు పూజలు చేశారు అన్నదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పుంగనూరు నియోజకవర్గ వీరశైవ లింగాయత్ జంగం సేవా సంఘం అధ్యక్షుడు తానాధర్ నాగరాజా, ప్రముఖ వైద్యుడు శివకుమార్, వీరభద్రయ్య,బసవరాజా, సురేంద్ర, శివన్న, రాజన్న, లోకేష్ ,డాక్టర్ అశోక్, మండలంలోని లింగాయత్ జంగమ సేవా సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## ఒకే ఈతలో మూడు దూడలు



**చౌడేపల్లి ప్రతినిధి ఏప్రిల్ 20 రిపబ్లిక్ న్యూస్ :**

ఒకే ఈతలో మూడు దూడలు జన్మించిన సంఘటన చౌడేపల్లి మండలంలో చోటు చేసుకుంది మండలంలోని దిగువపల్లి పంచాయతీ అప్పినపల్లికి చెందిన సుబ్రహ్మణ్యం పాడి ఆవు ప్రసవ వేదన పడుతున్న సందర్భంగా రైతు పశువైద్యాధికారి పవన్ కుమార్ కు సమాచారం అందించాడు.వెంటనే స్పందించిన ఆయన సిబ్బంది రామచంద్ర, కీర్తనలు గ్రామానికి చేరుకున్నారు. అనంతరం ఆవు మూడు కోడె దూడలకు జన్మనిచ్చింది మూడు దూడలు చలాకీగా ఉన్నాయి జన్యుపరమైన లక్షణాల వల్ల పాడి ఆవుకు ఒకే ఈతలో మూడు దూడలు జన్మించినట్లు పశువైద్యాధికారి పవన్ కుమార్ తెలిపారు.

### జననేత విజనరీ దాత చంద్రబాబు నాయుడు

## వైభవంగా పుట్టినరోజు వేడుకలు.







**ఓబులవారిపల్లి ఏప్రిల్ 20 రిపబ్లిక్ న్యూస్.**

ఆరాధ్యుడు అభిమాన తేజుడు జననేత బిజినరీ దాత నారా చంద్రబాబునాయుడు 76వ పుట్టినరోజు వేడుకలు వైభవంగా నిర్వహించడం జరిగినది, తెలుగుదేశం పార్టీ యువ నాయకుడు ఓరుగంటి ధర్మతేజ నాయుడు ఆధ్వర్యంలో చిరునవ్వులుంచే చిన్నారుల సమక్షంలో సోమవారం ఓబులవారిపల్లి మండలం చిన్నఓరంపాడు గ్రామంలో మహానాయకుని పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగినది. కూడా చైర్మన్ రైల్వే కోడూరు తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు ముక్కా రూపానంద రెడ్డి తనయుడు యువనేత ముక్కా సాయి వికాస్ రెడ్డి ముఖ్యఅతిథిగా ఈ వేడుకల్లో పాల్గొని ఆదర్శ నాయకునికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు, అనంతరం కేక్ కట్ చేసి స్వీట్లు పంచుకున్నారు ఓబులవారిపల్లి తెలుగుదేశం పార్టీ యువ నేత గజేంద్ర నాయుడు, సీనియర్ నాయకుడు నాగేంద్ర నాయుడు, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు ఈ సందర్భంగా సాయి వికాస్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రానికే కాకుండా దేశానికే విజనరి నేతగా దేశంలోనే మోస్ట్ సీనియర్ నాయకుడిగా ఆంధ్ర రాష్ట్రానికి ఎన్నో సంస్కరణలు గొప్ప గొప్ప కంపెనీలు తెచ్చి దేశంలోనే రాష్ట్రాన్ని ముందంజలో నిలిపారని సాయి వికాస్ రెడ్డి అన్నారు, ఆయన అడుగుజాడల్లో ఆయన పాలనలో రాష్ట్రం ఇంకా ముందుకు సాగాలని అందుకు మనమందరం ఆయనకు తోడుగా పార్టీ పటిష్టతకు అభివృద్ధికి ప్రతి ఒక్కరూ పాటుపడాలని అన్నారు, మన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో సుఖశాంతులతో ఉండాలని ఆ దేవుని కోరుకుంటున్నామన్నారు, మైనారిటీ నాయకుడు జమీర్ అక్బర్ బాషా, చిన్నారులు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు చంద్రబాబు నాయుడు అభిమానులు భారీ సంఖ్యలో ఈ కార్యక్రమంలో పాల్గొని చంద్రబాబు నాయుడుకి శుభాకాంక్షలు తెలియజేశారు.

**సెట్టిగుంటలో ఘనంగా ముఖ్యమంత్రి కి పుట్టినరోజు వేడుకలు,**

రైల్వే కోడూరు మండలం సెట్టిగుంట గ్రామంలో పేద బడుగు బలహీన వర్గాల కార్యకర్తలు చంద్రబాబు అభిమానులు తెలుగుదేశం పార్టీ యువ నాయకుడు ముక్కా సాయి వికాస్ రెడ్డి ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు ఆయన చిత్రపటానికి పాలాభిషేకం చేసి కేక్ కట్ చేసి స్వీట్లు పంచుకున్నారు, కూడా చైర్మన్ రైల్వే కోడూరు తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు ముక్కా రూపానంద రెడ్డి ఆధ్వర్యంలో రైల్వేకోడూరు మండలం రాఘవరాజుపురం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో చంద్రబాబు నాయుడు పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగినది, తెలుగుదేశం పార్టీ అభిమానులు కార్యకర్తలు నాయకుల సమక్షంలో భారీ కేక్ కట్ చేసి కార్యకర్తలు నాయకులు అందరూ స్వీట్లు పంచుకొని అభిమాన నాయకునికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు, కార్యక్రమంలో కూటమి నేతలు కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొని మహానాయకునికి పుట్టినరోజు శు భాకాంక్షలు తెలియజేశారు

## రమేష్ రెడ్డి ఆధ్వర్యంలో నారా చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు

**చౌడేపల్లి ప్రతినిధి ఏప్రిల్ 20 రిపబ్లిక్ న్యూస్**





మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు గువ్వల రమేష్ రెడ్డి ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు స్థానిక నాయకులు రమేష్ రెడ్డి ఆధ్వర్యంలో పార్టీ కార్యకర్తలు, అభిమానులు ఈ వేడుకలను పండుగలా నిర్వహించారు. ఉదయాన్నే పార్టీ కార్యాలయం వద్ద రమేష్ రెడ్డి పార్టీ శ్రేణులతో కలిసి స్థానిక మృత్యుంజయశ్వర స్వామి ఆలయం ఎదుట కొబ్బరికాయలు కొట్టారు ప్రభుత్వ ఆసుపత్రిలో పాలు బ్రెడ్ రోగులకు పంపిణీ చేశారు చంద్రబాబు నాయుడు చిరకాలం ఆరోగ్యంగా ఉండి, రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించాలని వారు ఆకాంక్షించారు. ముఖ్యమంత్రి ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుతూ స్థానిక ఆలయాల్లో రమేష్ రెడ్డి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు ఈ సందర్భంగా రమేష్ రెడ్డి మాట్లాడుతూ.. “అలుపెరగని నాయకుడు, నవ్యాంధ్ర నిర్మాత చంద్రబాబు నాయుడు గారు మరెన్నో పుట్టినరోజులు జరుపుకోవాలి. ఆయన దార్శనికత వల్లే నేడు రాష్ట్రం అభివృద్ధి దిశగా అడుగులు వేస్తోంది. ఆయన ఆశయాలకు అనుగుణంగా, ప్రతి కార్యకర్త ప్రజల కోసం కష్టపడి పనిచేయాలి“ అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు, తెలుగు యువత ప్రతినిధులు, అధిక సంఖ్యలో మహిళలు మరియు అభిమానులు పాల్గొని చంద్రబాబు నాయుడుకు నినాదాలతో శుభాకాంక్షలు తెలిపారు. టిడిపి నాయకులు బోయకొండ సుబ్బు సోము రెడ్డి నారాయణరాజు ప్రభాకర్ రమేష్ ముని వెంకటప్ప కళ్యాణ్ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

### నిషేధ మందులు విచ్చలవిడిగా అమ్మకాలు

### డ్రగ్ ఇన్స్పెక్టర్ల అవినీతిపై చర్యలు తీసుకోవాలి

### జిల్లా ప్రధాన కార్యదర్శి బి.సురేష్ డిమాండ్

# మెడికల్ మాఫియా నయా దందా

**రిపబ్లిక్ క్రైమ్, ఏప్రిల్ 20, అనంతపురం**

మెడికల్ మాఫియా నయా దందా అనంతపురం జిల్లాలోవిచ్చలవిడిగా కొనసాగుతుందని ఐఎఫ్టియు జిల్లా ప్రధాన కార్యదర్శి పి సురేష్ తీవ్రంగా హెచ్చరించారు. ఈ సందర్భంగా తాడిపత్రి పట్టణంలోని న్యూకేర్ మెడికల్ స్టోర్ యజమాని నాగేశ్వరరావు తిరుపతి నగరానికి ఫిబ్రవరి 10న టాప్ ఎండ్ అడల్ తపెంటాడోల్ మాత్రలు లెనిడాల్ 100ఎమ్ జి, అస్కోరిల్ -- సి 33 బాక్సులను అక్రమంగా సరఫరా చేయడం జరిగిందన్నారు. ఇవి డాక్టర్ రసీదు ఉంటేనే మెడికల్ స్టోర్లలో పరిమితంగా ఇవ్వవలసి ఉన్నది .అయితే వీటిని డాక్టర్ రాసిన స్లిప్పులు లేకుండానే పిచ్చలవిడిగా యువతకు ఇవ్వడం జరుగుతుందని తీవ్రంగా మండిపడ్డారు. యువత వీటిని తీసుకోవడం వలన మత్తు వచ్చే విధంగా ఉండడంతో వారి ఆరోగ్యం చెడిపోవడం మత్తులో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడడం జరుగుతోందన్నారు.ఈ టాబ్లెట్లు గంజాయితో సమానమని డాక్టర్లు తెలపడం తీవ్ర విమర్శలకు తావిస్తోంది . ఈ మెడికల్ బాక్సులను తిరుపతి నగరంలో పోలీసులు పట్టుకొని పూర్తి విచారణ జరిగితే అనంతపురం జిల్లాకు సంబంధించిన వారు సరఫరా చేసినారని పోలీసుల విచారణలో తేలడంతో ఎనిమిది మంది మీద క్రిమినల్ కేసులను నమోదు చేశారు.



**అదనపు ఏడి వీరకుమార్ రెడ్డి పిచ్చలవిడి అవినీతి**

ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి సురేష్ మాట్లాడుతూ జిల్లాలో మెడికల్ మాఫియా నిషేధించిన మందులు సిరప్పులను విచ్చలవిడిగా మెడికల్ షాపుల్లో విక్రయాలు జరుగుతున్నాయి కొంతమంది ఆర్ఎంపీ డాక్టర్లు తెలిసి తెలియని జ్ఞానంతో టెరైస్ మందులను ఇస్తూ ప్రజల జీవితాలతో చలగాటమాడుతున్నారన్నారు.ఒక్క గుంతకల్ మండలంలో 150 మంది ఆర్ఎంపీ డాక్టర్లు పనిచేస్తున్నారంటే ఏ విధంగా ప్రజల జీవితాలతో చెలగాటమాడుతున్నారో అర్థం చేసుకో వచ్చున్నారు.డ్రగ్ ఇన్స్పెక్టర్ల విచ్చలవిడి అవినీతి వలన చూసి చూడనట్టు వదిలేస్తుండడంతో మెడికల్ ఏజెన్సీలు మెడికల్ షాపులు ప్రభుత్వ అనుమతి పొందని మెడిసిన్స్ , జనరిక్ మందులను అధికరేట్లకు విక్రయిస్తూ ప్రజలను నిలువు దోపిడి చేస్తున్నారని తీవ్రంగా విమర్శించారు. అదనపు ఏడి వీరకుమార్ రెడ్డి పిచ్చలవిడి అవినీతి వలన జిల్లాలో ఈ పరిస్థితి దాపరించినదన్నారు.

**నిబంధనలు ఉల్లంఘిస్తున్న వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలి**

ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని వెంటనే స్పందించి ప్రభుత్వ అనుమతులు లేకుండా , నిషేధించిన మందులను విక్రయిస్తున్న మెడికల్ ఏజెన్సీలు , మెడికల్ షాపులను పరిశీలించి వాటి లైసెన్సులను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఆర్ఎంపి డాక్టర్ల పని విధానంపై విచారణ జరిపి ప్రభుత్వ నిబంధనలు ఉల్లంఘిస్తున్న వారిపై క్రిమినల్ కేసులను నమోదు చేయాలన్నారు. అనంతరం జిల్లాలో మెడికల్ మాఫియా విచ్చలవిడితనాన్ని కొనసాగించడానికి కారణమైన డ్రగ్ అధికారి అదనపు ఏడి వీర కుమార్ రెడ్డి నీ సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం భారత కార్మిక సంఘాల సమాఖ్య (ఐ ఎఫ్ టి యు )ఆధ్వర్యంలో మెడికల్ మాఫియా , డ్రగ్ ఇన్స్పెక్టర్ల అవినీతి మీద చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదికలో జిల్లా రెవిన్యూ అధికారికి మెమోరాండం అందజేశారు. ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షులు దావీద్ , అరుణోదయ నాయకుడు చంద్రప్ప , ముత్యాలు , ఐ ఎఫ్ టి యు కమిటీ సభ్యులు నరసప్ప , ఈశ్వరయ్య , రామంజి , అంజి తదితరులు పాల్గొన్నారు.

# తేనెటీగల వ్యర్థాల పరిశోధకుడికి డాక్టరేట్

**అవుకు ఏప్రిల్ 19 (రిపబ్లిక్ న్యూస్)**



నంద్యాల జిల్లా అవుకు మండలానికి చెందిన ఎస్.వి. రవితేజ, కడపలోని యోగి వేమన విశ్వవిద్యాలయం పరిణయం పర్యావరణ శాస్త్ర విభాగం నుంచి పిహెచ్‌డీ పట్టాను అందుకున్నారు. దంత వైద్యుడిగా సేవలందిస్తూ, శాస్త్రీయ రంగంలో కూడా ప్రతిభ కనబరిచిన ఆయన, తేనెటీగల అవశేషాలను వినియోగించి బయోపాలిమర్ తయారీపై చేసిన పరిశోధనకు గాను ఈ గౌరవాన్ని పొందారు.

డా. ఎస్.వి. రవితేజ తన పరిశోధనలో తేనెటీగల అవశేష గ్రంథాల నుంచి చిటిన్, చిటోసాన్ వంటి జీవపదార్థాలను ఉత్పత్తి చేసి వాటి లక్షణాలను విశ్లేషించారు. ఈ పరిశోధనను రీసెర్చ్ సూపర్వైజర్ డా. వి. అనుప్రసన్న మార్గదర్శకత్వంలో పూర్తి చేశారు.తాను అభివృద్ధి చేసిన ఈ జీవపదార్థాలు డెంటల్, బయోమెడికల్ మరియు పర్యావరణ శుద్ధి రంగాల్లో ఉపయోగపడే సామర్థ్యం కలిగి ఉన్నాయని ఆయన వెల్లడించారు. ముఖ్యంగా డెంటల్ రంగంలో యాంటీమైక్రోబియల్ ఏజెంట్లుగా మౌత్‌వాష్‌లలో, అలాగే గైడెడ్ టిష్యూ రీజెనరేషన్ (+ు=) మెంబ్రేన్స్‌లో ఉపయోగించే అవకాశం ఉందని తెలిపారు.ఈ పరిశోధన ఆధారంగా పేటెంట్ దాఖలు చేయడానికి కూడా ఆయన సిద్ధమవుతున్నారు.డా. రవితేజ డాక్టరేట్ సాధన పట్ల పర్యావరణ శాస్త్ర విభాగ ఆచార్యులు డా. శ్రీధర్ రెడ్డి, కుటుంబ సభ్యులు, అధ్యాపకులు మరియు స్నేహితులు హర్షం వ్యక్తం చేశారు

# మద్యం దుకాణాలు, బార్లపై విస్తృత తనిఖీలు

**సురక్ష యాప్ ద్వారా బాటిళ్ల స్కానింగ్ తప్పనిసరి నాణ్యతపై ప్రత్యేక దృష్టి**

**కర్నూలు క్రైమ్ ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ ఏప్రిల్ 20)**



కర్నూలు జిల్లా ప్రొహిబిషన్ & ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో మద్యం దుకాణాలు మరియు బార్లపై విస్తృత తనిఖీలు కొనసాగుతున్నాయి. ప్రొహిబిషన్ & ఎక్సైజ్ కమిషనర్, విజయవాడ మరియు ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టర్ ఆదేశాల మేరకు, డిప్యూటీ కమిషనర్ మరియు జిల్లా ఎక్సైజ్ అధికారి సూచనలతో ఈ తనిఖీలు నిర్వహిస్తున్నారు.ఈ సందర్భంగా ప్రతి మద్యం బాటిల్‌ను సురక్ష యాప్ ద్వారా స్కాన్ చేసిన తర్వాతే వినియోగదారులకు అందించాలనే నిబంధనను కచ్చితంగా అమలు చేస్తున్నారు. బాటిళ్ల అసలుదనాన్ని యాప్ ద్వారా ధృవీకరిస్తూ, ప్రక్రియ సక్రమంగా జరుగుతున్నదో లేదో అధికారులు పరిశీలిస్తున్నారు.

అదేవిధంగా, మద్యం దుకాణాలు మరియు బార్ల నుండి నమూనాలను సేకరించి సంబంధిత రసాయన ప్రయోగశాలలకు పంపిస్తున్నారు. దీని ద్వారా మద్యంలో ఏవైనా లోపాలు లేదా కల్తీ ఉన్నాయో లేదో నిర్ధారిస్తున్నారు.మద్యం దుకాణదారులు తప్పనిసరిగా సురక్ష యాప్‌ను వినియోగించి నాణ్యమైన మద్యం వినియోగదారులకు అందించాలని అధికారులు సూచించారు. అదనంగా, దుకాణాల సమయపాలన, పరిశుభ్రతపై కూడా ప్రత్యేకంగా తనిఖీలు చేపడుతున్నారు.

# కారుణ్య నియామకాలతో ఉద్యోగాల బాటలో 9 మంది

## కలెక్టర్ చేతుల మీదుగా ఉత్తర్వుల పంపిణీ

**రెవెన్యూ శాఖలో 8 మందికి ఆఫీస్ సబార్డినేట్, ఒక్కరికి జూనియర్ అసిస్టెంట్ ఉద్యోగాలు**

**అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అభ్యర్థులకు కలెక్టర్ సూచన**




**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ ఏప్రిల్ 20)**

జిల్లాలో కారుణ్య నియామకాల ప్రక్రియలో భాగంగా రెవెన్యూ శాఖలో 9 మంది అభ్యర్థులకు ఉద్యోగ అవకాశాలు కల్పించబడ్డాయి. ఇందులో 8 మందిని ఆఫీస్ సబార్డినేట్లుగా, ఒకరిని జూనియర్ అసిస్టెంట్‌గా నియమిస్తూ జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి నియామక ఉత్తర్వులను అందజేశారు.

సోమవారం కలెక్టరేట్‌లోని సునయన ఆడిటోరియంలో జరిగిన కార్యక్రమంలో అభ్యర్థులకు స్వయంగా ఉత్తర్వులు అందజేసిన కలెక్టర్, వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని జీవితంలో ఉన్నత స్థానాలకు ఎదగాలని సూచించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వ ఉద్యోగం సాధించడం ఒక మంచి అవకాశం అని, దీన్ని బాధ్యతతో తీసుకుని కృషి చేస్తే భవిష్యత్తులో మండల, డివిజన్, జిల్లా స్థాయి అధికారులుగా ఎదగవచ్చని పేర్కొన్నారు. ఉద్యోగ జీవితంలో ప్రారంభ దశ నుంచే అన్ని అంశాలను నేర్చుకుని తమ కెరీర్‌ను అభివృద్ధి చేసుకోవాలని అభ్యర్థులకు సూచించారు.

ఇక తమకు ఉద్యోగం కల్పించడంలో జిల్లా కలెక్టర్ ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారని అభ్యర్థులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి డిఆర్ఓ చిరంజీవి, సంబంధిత విభాగ సిబ్బంది, అభ్యర్థులు పాల్గొన్నారు.ద

# అగ్ని ప్రమాదాల నివారణకు అవగాహన అత్యవసరం

**ప్రతి ఒక్కరి అప్రమత్తతతోనే ప్రాణ, ఆస్తి నష్టం తగ్గింపు**

**అగ్నిమాపక వారోత్సవాల ముగింపులో కలెక్టర్ డా. ఏ. సిరి సూచనలు**

**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ ఏప్రిల్ 20)**



జిల్లాలో అగ్ని ప్రమాదాలను నివారించేందుకు ప్రజల్లో అవగాహన పెంపు అత్యంత అవసరమని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి పేర్కొన్నారు. అగ్నిమాపక వారోత్సవాల ముగింపు సందర్భంగా సోమవారం కలెక్టరేట్‌లోని సునయన ఆడిటోరియంలో అగ్నిమాపక శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అగ్నిమాపక పరికరాల ప్రదర్శనను ఆమె పరిశీలించారు.ఏప్రిల్ 14 నుంచి 20 వరకు "సేఫ్ స్కూల్, సేఫ్ హాస్పిటల్ & ఫైర్ సేఫ్టీ సొసైటీ టుగెదర్ ఫర్ ఫైర్ ప్రివెన్షన్" అనే ప్రధాన థీమ్‌తో జిల్లావ్యాప్తంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించినట్లు కలెక్టర్ తెలిపారు. పాఠశాలలు, కళాశాలలు, ఆసుపత్రులు, ప్రభుత్వ కార్యాలయాలు, వాణిజ్య సముదాయాలు, పరిశ్రమలు మరియు నివాస ప్రాంతాల్లో ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టి ప్రజల్లో అగ్ని భద్రతపై చైతన్యం కల్పించినట్లు చెప్పారు.అపార్ట్మెంట్లు, కార్యాలయాల్లో అగ్నిమాపక పరికరాలను తప్పనిసరిగా ఏర్పాటు చేసుకోవాలని సూచించిన ఆమె, ప్రమాదం సంభవించిన వెంటనే అగ్నిమాపక శాఖ అత్యవసర సేవ నంబర్ 101కు సమాచారం అందించాలని కోరారు. సమయస్ఫూర్తి, అప్రమత్తతతో అగ్ని ప్రమాదాల వల్ల కలిగే ప్రాణ, ఆస్తి నష్టాలను గణనీయంగా తగ్గించవచ్చని ఆమె తెలిపారు.జిల్లా అగ్నిమాపక అధికారి అవినాష్ జయసింహ మాట్లాడుతూ, వారోత్సవాల సందర్భంగా జిల్లాలో విస్తృతంగా అవగాహన సదస్సులు నిర్వహించి, ప్రజలకు ముందస్తు జాగ్రత్తలు, భద్రతా చర్యలపై వివరించామని తెలిపారు.ఈ సందర్భంగా అగ్ని ప్రమాదాల నివారణకు సంబంధించిన పోస్టర్‌ను కలెక్టర్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి (ఇంచార్జి) చిరంజీవి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ అనురాధ, ఏ.డి.ఎఫ్.వో చిన్న బజారి, లీడింగ్ ఫైర్ మ్యాన్ రంగస్వామి, వెంకటరాముడు, కార్యాలయ సిబ్బంది మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# కేటాయించిన లక్ష్యాలను పూర్తి చేయడంపై దృష్టి పెట్టాలి

**జాయింట్ కలెక్టర్ విష్ణుచరణ్**

**అనంతపురం కలెక్టరేట్, ఏప్రిల్ 20,(రిపబ్లిక్ న్యూస్ ):**

ఆయా శాఖల పరిధిలో కేటాయించిన లక్ష్యాలను పూర్తి చేయడంపై దృష్టి పెట్టాలని జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం సాయంత్రం అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ నుంచి ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం, పిజిఆర్ఎస్), సెన్సెస్, ఎన్ఆర్ఈజిఏ, మ్యుటేషన్స్, డిఆర్డీఏ పథకాలు, ఏపిఎంఐపి, హౌసింగ్, పీఎం సూర్య ఘర్, తదితర అంశాలపై ఆయా శాఖల జిల్లా అధికారులు, ఆర్డీఓలు, నియోజకవర్గ ప్రత్యేక అధికారులు, తహసీల్దార్లు, మున్సిపల్ కమిషనర్లు, ఎంపిడిఓలు, ఎపిడిలు, ఎపిఓలు, సంబంధిత శాఖల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జాయింట్ కలెక్టర్ సమీక్ష నిర్వహించారు.

**బిలో బేస్మెంట్ లెవెల్ లో ఉన్న ఇళ్లను గ్రౌండింగ్ చేయాలి**

ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ హౌసింగ్ పరిధిలో పీఎంఏవై అర్బన్ 1.0 కింద 17,239 ఇళ్లను వచ్చే సెప్టెంబర్ నాటికి పూర్తి చేయాలని సమయం



ఇవ్వడం జరగగా, వాటిని నిర్దేశిత గడువులోగా పూర్తి చేసేందుకు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. అందులో ఎల్ఎల్, ఆర్ఎల్ ఇళ్లపై ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు ప్రత్యేక దృష్టి పెట్టాలని, ఈ వారం పురోగతి తక్కువగా ఉందని, కేటాయించిన లక్ష్యాలకు అనుగుణంగా పురోగతి వచ్చేలా చర్యలు తీసుకోవాలన్నారు. పీఎంఏవై అర్బన్ 2.0 కింద నాట్ స్టార్టెడ్, బిలో బేస్మెంట్ లెవెల్ లో ఉన్న ఇళ్లను గ్రౌండింగ్ చేయాలని ఆదేశించారు. ఎన్ఆర్ఈజిఏ కింద రోజు మరింత ఎక్కువ కూలీలు ఉపాధి పనులకు వచ్చేలా చూడాలన్నారు. క్షేత్రస్థాయిలో కూలీలకు విస్తృతంగా అవగాహన కల్పించాలన్నారు. జలధార ప్రాజెక్టుకు సంబంధించి ప్రత్యేక దృష్టి పెట్టాలని, క్షేత్రస్థాయిలో పరిశీలన చేసిన పనులను గుర్తించడం చేయాలని, పనుల గుర్తింపు, పనుల పరిశీలన వేగవంతంగా చేపట్టాలన్నారు. పనుల మంజూరు చాలా తక్కువగా ఉందని, ఇందులో మరింత పురోగతి వచ్చేలా చూడాలని సూచించారు. మ్యుటేషన్స్ కు సంబంధించి పెండింగ్ బియాండ్ ఎస్ఎల్ఏలు వెంటనే పరిష్కరించాలన్నారు. డిఆర్డీఏ పరిధిలో స్త్రీనిధి పథకం కింద రుణాల రికవరీకి సంబంధించి ప్రతివారం కేటాయించిన లక్ష్యానికి అనుగుణంగా క్షేత్రస్థాయిలో అధికారులు పనిచేయాలన్నారు. జనగణన కింద ఏపీఎంలు సెల్ఫ్ ఎన్యుమరేషన్ కార్యక్రమం పెద్ద ఎత్తున చేసుకోవాలని, ప్రతి రోజు కూడా దీనిపై దృష్టి పెట్టి స్వయం సహాయక సంఘాలకు కూడా అవగాహన కల్పించాలన్నారు. పీఎం సూర్య ఘర్ పై ఎక్కువగా అవగాహన కల్పించాలని, సంబంధిత ఏజెన్సీలతో మాట్లాడి సమస్యలు పరిష్కరించి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, పీఎం కుసుమ్ లక్ష్యాలను పూర్తి స్థాయిలో చేరుకోవాలన్నారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో డిఆర్ఓ ఏ.మలోల, ఏపీఎస్పీడీసీఎల్ ఎస్ఈ శేషాద్రి శేఖర్, డ్వామా పిడి సలీమ్ భాష, ఎపిఎంఐపి పిడి రఘునాథరెడ్డి, హౌసింగ్ పిడి శైలజ, మైనర్ ఇరిగేషన్ ఎస్ఈ విశ్వనాథరెడ్డి, డిఆర్డీఏ పీడీ శైలజ పాల్గొన్నారు.

# సమానత్వంసౌభ్రాతృత్వానికి ప్రతీక విశ్వగురు మహాత్మా బసవేశ్వర

**కర్నూలు కలెక్టరేట్‌లో ఘనంగా 893వ జయంతి వేడుకలు -కలెక్టర్ డా. ఏ. సిరి నివాళులు**

**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ ఏప్రిల్ 20)**

సమాజంలో సమానత్వం, సౌభ్రాతృత్వం విలువలను ఆచరణలో పెట్టి ప్రజలకు మార్గదర్శకుడిగా నిలిచిన మహనీయుడు బసవేశ్వర అని జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి పేర్కొన్నారు.సోమవారం కర్నూలు కలెక్టరేట్‌లోని సునయన ఆడిటోరియంలో సెట్కూర్ ఆధ్వర్యంలో నిర్వహించిన బసవేశ్వర 893వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో వీరశైవ సంఘాల నాయకులు, అధికారులు పాల్గొని బసవేశ్వర చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

**సమాజ సంస్కరణలకు బసవేశ్వర మార్గదర్శకం**

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, కులవ్యవస్థ, వర్ణ భేదాలు, లింగ వివక్షతకు వ్యతిరేకంగా పోరాడిన అభ్యుదయవాది బసవేశ్వర అని కొనియాడారు. కర్ణాటక రాష్ట్రంలోని బాగేవాడి గ్రామంలో జన్మించిన ఆయన, తన సాహిత్యం మరియు ఆలోచనల ద్వారా ప్రజలను కులమతాలకు అతీతంగా ఏకం చేశారని తెలిపారు.

**'కాయమే కైలాసం' సిద్ధాంతం**



"కాయమే కైలాసం" అనే మహోన్నత సందేశంతో శ్రమజీవులకు గౌరవం తీసుకువచ్చిన బసవేశ్వర, దేహమే దేవాలయం అని, శ్రమకంటే గొప్ప సౌందర్యం లేదని బోధించారని కలెక్టర్ గుర్తుచేశారు. ప్రతి మనిషి సమానమే అన్న భావనను సమాజంలో బలంగా నాటిన మహనీయుడిగా ఆయనను ప్రశంసించారు.

**సమాన సమాజ నిర్మాణానికి పిలుపు**

సౌభ్రాతృత్వం, పరస్పర గౌరవం, ప్రేమ, సహకారం వంటి



విలువలను ప్రతి ఒక్కరూ ఆచరించి సమానత్వ సమాజ నిర్మాణానికి కృషి చేయాలని కలెక్టర్ పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి (ఇంచార్జి) చిరంజీవి, సెట్కూర్ సీఈవో వేణుగోపాల్, పర్యాటక మరియు సాంస్కృతిక శాఖ అధికారి లక్ష్మీనారాయణ, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ గాండ్ల శ్రీధర్, క్రీడ ప్రాధికార సంస్థ అధికారి భూపతి రావు, వీరశైవ సంఘాల రాష్ట్ర నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# జనగణన, జలధార పనులు వేగవంతం చేయాలి

**స్వీయ గణన పూర్తి చేయాలి -ఉపాధి హామీ కూలీలకు పనులు కల్పించాలి -ఇళ్ల నిర్మాణ లక్ష్యాలు సాధించాలి: జిల్లా కలెక్టర్ డా.ఏ. సిరి ఆదేశాలు**

**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ ఏప్రిల్ 20)**

జనగణన కార్యక్రమాన్ని వేగవంతం చేయడంతో పాటు జలధారజలహారతి పనులు, ఉపాధి హామీ పథకం, గృహ నిర్మాణాల లక్ష్యాలను సమర్థవంతంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ డా.ఏ. సిరి జిల్లా అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.

సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరం నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా, డివిజన్, మండల స్థాయి అధికారులతో సమీక్ష నిర్వహించిన కలెక్టర్ పలు కీలక అంశాలపై దిశానిర్దేశం చేశారు.

**స్వీయ గణన వేగవంతం చేయాలి**

జనగణనలో భాగంగా ప్రతి శాఖ తమ పరిధిలోని లబ్ధిదారులతో స్వీయ గణన (స్వీయ గణన) తక్షణమే పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు.

ఉపాధి హామీ కూలీలు, స్వయం సహాయక సంఘాల మహిళలు, అంగన్వాడీ లబ్ధిదారులతో విస్తృతంగా గణన చేపట్టాలని సూచించారు.

ప్రతి సెక్రటేరియట్ రోజుకు కనీసం 20 మంది వివరాలు నమోదు చేయాలని, ప్రత్యేక షెడ్యూల్ ప్రకారం వివిధ వర్గాల సిబ్బందితో గణన పూర్తి చేయాలని ఆదేశించారు.

జలధారజలహారతి పనులు వెంటనే ప్రారంభించాలి



జలధారజలహారతి కింద మంజూరైన పనులను ఆలస్యం చేయకుండా ప్రారంభించాలని ఎంపిడిఓలకు కలెక్టర్ ఆదేశించారు.

గుర్తించిన పనులను యాప్‌లో నమోదు చేసి మంజూరు కోసం వెంటనే పంపాలని, నీటి సంరక్షణ పనులపై పర్యవేక్షణ పెంచాలని సూచించారు.

**ఉపాధి హామీ కూలీలకు పనులు కల్పించాలి**

వీబీజీ రామ్‌జీ (ఎన్ఆర్ఈజీఎస్) కింద నిర్దేశించిన లక్ష్యాలను తప్పకుండా సాధించాలని, వెనుకబడిన మండలాల్లో పనులను వేగవంతం చేయాలని కలెక్టర్ తెలిపారు.

ప్రతి కూలీకి ఉపాధి కల్పించేలా చర్యలు తీసుకోవాలని ఎంపిడిఓలకు స్పష్టం చేశారు.



**గృహ నిర్మాణాల్లో పురోగతి సాధించాలి**

హౌసింగ్ లక్ష్యాల సాధనలో వేగం పెంచాలని, పెండింగ్‌లో ఉన్న డేటా అప్డేటింగ్‌ను రెండు రోజుల్లో పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు.

ప్రధాన మంత్రి ఆవాస్ యోజన (గ్రామీణ) డేటాను సమగ్రంగా నవీకరించాలని సూచించారు.

ఇళ్ల నిర్మాణ పనులను వేగవంతం చేసి లక్ష్యాలను తప్పకుండా సాధించాలని అధికారులను ఆదేశించారు.

ప్రజల ఫిర్యాదులను నాణ్యతతో పరిష్కరించి సంతృప్తి స్థాయిని పెంచాలని కలెక్టర్ అధికారులకు సూచించారు.

ఈ సమావేశంలో ఇంచార్జి డీఆర్వో, హౌసింగ్ పీడీ చిరంజీవి, డ్వామా పీడీ నరసింహారెడ్డి, జిల్లా అధికారులు పాల్గొన్నారు.


# జగిత్యాల సభకు తరలివెళ్లిన బిఆర్ఎస్ నాయకులు




**మల్లాపూర్ ఏప్రిల్ 20 (రిపబ్లిక్ న్యూస్)**

ఈరోజు జగిత్యాల జిల్లా కేంద్రంలో జరుగుతున్న బిఆర్ఎస్ భారీ బహిరంగ సభకు మల్లాపూర్ మండలం రేగుంట గ్రామానికి చెందిన బిఆర్ఎస్ శ్రేణులు భారీగా తరలివెళ్లారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ తీట్ల లహరి రాజేష్, ఉపసర్పంచ్ గనవేని నందిని మల్లేష్, వార్డు సభ్యులు బాస రాజరెడ్డి, కలసాని రాజన్న, కత్తి నరేష్, మహమ్మద్ బషీర్, నాయకులు సురకంటి తిరుపతి రెడ్డి, కాటిపల్లి నారాయణ, మాజీ సర్పంచులు నిమ్మల భూమారెడ్డి, కుందేళ్ల నర్సయ్య, మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఏపీ గురుకుల పాఠశాల 2026 హాల్ టికెట్లు విడుదల:



**గుత్తి ఏప్రిల్ 20 (రిపబ్లిక్ న్యూస్ )**

ఏపీ గురుకుల పాఠశాల 2026 పరీక్షకు సంబంధించిన హాల్ టికెట్లు విడుదలయ్యాయి. 5,6,7,8 తరగతి విద్యార్థులు జూనియర్ కళాశాలలు డిగ్రీ కళాశాలకు దరఖాస్తు చేసిన అభ్యర్థులు తమ హాల్ టికెట్లను అధికారిక వెబ్‌సైట్ **aprs.apcfss.in** నుండి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు అని గుత్తి ప్రిన్సిపాల్ తిరుచానూరు స్వాతి తెలిపారు. అభ్యర్థులు హాల్ టికెట్‌లో ఉన్న వివరాలను జాగ్రత్తగా పరిశీలించి పరీక్ష సెంటర్లకు సమయానికి చేరుకోవాల్సిందిగా ఆమె సూచించారు.

# స్వీయ గణన 2027లో ప్రజల భాగస్వామ్యం పెంచాలి


**జిల్లాలో నీటి తొట్టెల నిర్వహణపై ప్రత్యేక దృష్టి**

**యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వేను త్వరితగతిన పూర్తి చేయాలి**

**స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో పరిశుభ్రతకు ప్రాధాన్యం**

**వాట్సాప్ సేవలపై విస్తృత అవగాహన అవసరం**

**జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి**




**నంద్యాల బ్యూరో, ఏప్రిల్ 20 (రిపబ్లిక్ న్యూస్):** కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న స్వీయ గణన 2027 కార్యక్రమాన్ని జిల్లాలో సమర్థవంతంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్ హాల్‌లో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక అనంతరం స్వీయ గణన, స్వర్ణాంధ్రస్వచ్ఛ ఆంధ్ర, జలధారజలహారతి, యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే, వాట్సాప్ సేవలు, పీజీఆర్ఎస్ అంశాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో డిఆర్ఓ రాము నాయక్, ఆర్డీఓ విశ్వనాథ్, జిల్లా అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, స్వీయ గణనలో ప్రజలు స్వయంగా ఆన్లైన్ ద్వారా తమ వివరాలను నమోదు చేసుకునే విధానం అమలులో ఉందని తెలిపారు. మొబైల్ నంబర్ ద్వారా లాగిన్ అయి, జియో కోఆర్డినేట్స్ ఆధారంగా గృహాన్ని గుర్తించి, అందులోని ప్రశ్నలకు సమగ్రంగా సమాధానాలు ఇవ్వాల్సి ఉంటుందని వివరించారు. ఈ ప్రక్రియను గ్రామ స్థాయి నుంచి మండల స్థాయి వరకు విస్తృతంగా అమలు చేయాలని, ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు, ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని సూచించారు.

**పరిశుభ్రత - నీటి తొట్టెల నిర్వహణపై ఆదేశాలు**

జిల్లాలో ఉన్న 467 నీటి తొట్టెలను ప్రతిరోజూ శుభ్రపరచి, ఉదయం, సాయంత్రం వేళల్లో నీటితో నింపాలని ఆదేశించారు. ప్రతి పంచాయతీలో కనీసం ఒక వాటర్ ట్రఫ్ ఉండేలా చూడాలని, నిర్వహణ అనంతరం ఫోటోలు తీసి సంబంధిత అధికారులకు పంపాలని సూచించారు. స్వర్ణాంధ్రస్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, ఆసుపత్రులు పరిశుభ్రంగా ఉండాలని స్పష్టం చేశారు. ప్రతి కార్యాలయంలో మూడు రంగుల డస్ట్‌బిన్లు (బ్లూ, గ్రీన్, రెడ్) ఏర్పాటు చేయాలని, చలివేంద్రం కూడా ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.

**ఆకస్మిక తనిఖీలు కార్యాలయాల ప్రమాణాలు**

ఈ వారంలో పాఠశాలలు, వసతి గృహాలు, ఆరోగ్య కేంద్రాలు, ప్రభుత్వ కార్యాలయాల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. సచివాలయ సిబ్బంది సమయపాలన పాటిస్తూ ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల వివరాలను స్పష్టంగా ప్రదర్శించేలా గోడపత్రాలు, బోర్డులు ఏర్పాటు చేయాలని ఆదేశించారు.

**యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే - వేగవంతం చేయాలి**

యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వేలో పెండింగ్‌లో ఉన్న విద్యార్హతలు, నైపుణ్యాల వివరాలను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. అన్ని వివరాలు సమగ్రంగా నమోదు అయ్యేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు.

**జలధార - జలహారతి కార్యక్రమాలు**

నీటి సంరక్షణ కార్యక్రమాలను వేగవంతం చేయాలని, ఎంపీడీవోలు, తహాశీల్దార్లు, జలవనరుల శాఖ అధికారులు సమన్వయంతో ట్యాంక్ ప్లాన్, విలేజ్ ప్లాన్ సిద్ధం చేయాలని తెలిపారు. గ్రామాల్లో నీటి వనరుల ఆక్రమణలను అరికట్టాలని, కాలువల వద్ద చెత్త వేయకుండా జాలీలు, సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని సూచించారు.

**కాలువల శుభ్రత కఠిన చర్యలు**

నంద్యాల పరిసరాల్లోని ప్రధాన కాలువల్లో పేరుకుపోయిన చెత్తను వెంటనే తొలగించాలని ఆదేశించారు. నీటి వనరులను కలుషితం చేయడం నేరమని హెచ్చరిస్తూ, పంచాయతీరాజ్ చట్టం 1994, మున్సిపల్ చట్టం 1965 ప్రకారం జరిమానాలు లేదా జైలు శిక్షలు విధించబడతాయని ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. అభివృద్ధి పనులు గడువు నిర్ధేశంఎంపీడీవోలు అభివృద్ధి పనులను గుర్తించి వెంటనే సిస్టమ్‌లో నమోదు చేయాలని, అనుమతులు తక్షణమే మంజూరు చేస్తామని తెలిపారు. ఇప్పటికే 596 పనులకు పరిపాలనా అనుమతులు ఇచ్చినట్లు వెల్లడించారు. అన్ని పనులు త్వరితగతిన భౌతికంగా ప్రారంభమయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అధికారులు సమన్వయంతో పని చేసి నిర్ణీత గడువులో లక్ష్యాలను పూర్తి చేయాలని, నిర్లక్ష్యంగా వ్యవహరించిన వారిపై క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు.

# బసవేశ్వరుల ఆలోచనలు ఆచరణలో పెట్టాలి

**సౌభ్రాతృత్వం, సమానత్వం కోసం బసవేశ్వరుల బోధనలు -కలెక్టరేట్‌లో బసవేశ్వరుల 893వ జయంతి వేడుకలు**





**నంద్యాల బ్యూరో, ఏప్రిల్ 20 (రిపబ్లిక్ న్యూస్):** బసవేశ్వరుల ఆలోచనలను ఆచరణలో అమలు చేసి సమానత్వం, సౌభ్రాతృత్వం, సామాజిక న్యాయం వంటి విలువలను కాపాడాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి పేర్కొన్నారు. సోమవారం కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్ హాలులో నిర్వహించిన మహాత్మా బసవేశ్వరుల 893వ జయంతి వేడుకల సందర్భంగా, ఆయన చిత్రపటానికి జిల్లా కలెక్టర్ పూలమాల అర్పించి పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా మహాత్మా బసవేశ్వరుల 893వ జయంతి వేడుకలు జరుపుకుంటున్నామన్నారు. బసవన్నగా ప్రసిద్ధి చెందిన బసవేశ్వరులు 12వ శతాబ్దానికి చెందిన మహనీయ సామాజిక సంస్కర్త, తాత్వికుడు, సమానత్వ వాదిగా చరిత్రలో చిరస్థాయిగా నిలిచారన్నారు. కర్ణాటక రాష్ట్రంలోని బీజాపూర్ జిల్లాలో జన్మించిన బసవేశ్వరులు కులవివక్షకు వ్యతిరేకంగా పోరాడుతూ, స్త్రీ పురుష సమానత్వాన్ని ప్రోత్సహించారని కలెక్టర్ తెలిపారు. సమాజంలో సమాన హక్కులు, న్యాయం, ధర్మం స్థాపన కోసం ఆయన చేసిన కృషి అపారమైందన్నారు. తన సాహిత్య కవిత్వం ద్వారా సాధారణ ప్రజలకు సులభంగా అర్థమయ్యే విధంగా ఉన్నతమైన ఆలోచనలను వ్యాప్తి చేశారని ఆమె తెలిపారు. బసవేశ్వరులు స్థాపించిన లింగాయత సంప్రదాయం నేటికీ విశేషంగా అనుసరించబడుతోందన్నారు. కర్ణాటకలోని బీజాపూర్ ప్రాంతం నుంచి భక్తులు శ్రీశైలం మల్లికార్జున స్వామి దర్శనార్థం పెద్ద సంఖ్యలో తరలివస్తున్నారని కలెక్టర్ తెలిపారు. తెలుగు సాహిత్యంలో ప్రముఖ స్థానాన్ని సంపాదించిన పాల్కురికి సోమనాథుడు, బసవేశ్వరుల చరిత్రను "బసవ పురాణం" ద్వారా ప్రజల్లో విస్తృతంగా పరిచయం చేశారన్నారు. ద్విపద ఛందస్సులో రచనలు చేసిన ఈయన ప్రజాకవిగా పేరుపొందారన్నారు. అదేవిధంగా "మల్లికార్జున పండితారాధ్య చరిత్ర" వంటి గ్రంథాలను రచించి ఆధ్యాత్మిక, సాహిత్య రంగాలకు సేవలందించారని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ రాము నాయక్, జిల్లా టూరిజం అధికారి కె విజయలక్ష్మి జిల్లా పరిషత్ డిప్యూటీ సీఈవో సుబ్బారెడ్డి తదితర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# ఘనంగా బసవేశ్వర జయంతి

## వేడుక నిర్వహించిన జిల్లా ఎస్పీ





**నంద్యాల క్రైం, ఏప్రిల్ 20, (రిపబ్లిక్ న్యూస్):** 12వ శతాబ్దపు గొప్ప సంఘ సంస్కర్త, తత్వవేత్త, లింగాయత ధర్మ స్థాపకుడు అయిన బసవేశ్వరుని జన్మదిన వేడుక నంద్యాల జిల్లా పోలీసు కార్యాలయంలో సోమవారం జిల్లా ఎస్పీ సునిల్ షోరాణ్ ఆద్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సంధర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ సామాజిక సమానత్వం, న్యాయం, సదాచారం కోసం జీవితాన్ని అంకితం చేసిన మహానుభావుడు బసవన్న, కులవివక్షకు వ్యతిరేకంగా పోరాడుతూ మహోన్నత సందేశంతో సమాజానికి మార్గదర్శకత్వం వహించారని, లింగ వివక్షను తీవ్రంగా వ్యతిరేకించి, అందరికీ సమాన అవకాశాలు ఉన్న సమాజం కోసం కృషి చేశారు. బసవేశ్వరుడు సామాన్యులకు అర్థమయ్యే సరళమైన కన్నడ భాషలో 'వచనాలు' రాసి, సామాజిక చైతన్యం తెచ్చారు.ఆయన బోధనలు నేటికీ సమాజానికి ప్రేరణగా నిలుస్తున్నాయని అన్నారు. బసవేశ్వరుడి జీవితం మనకెన్నో విలువైన పాఠాలు నేర్పుతుందని, మనం బసవేశ్వరుడి ఆలోచనలను ఆచరణలో పెట్టాలని, కుల మత వర్గ బేధాలు లేకుండా ప్రతి మనిషిని సమానంగా చూడాలని జిల్లా ఎస్పీ తెలియజేశారు.

# రీ-ఓపెన్ దరఖాస్తులపై ప్రత్యేక దృష్టి

**త్వరిత పరిష్కారానికి కలెక్టర్ ఆదేశాలు -పీజీఆర్ఎస్ వేదికగా ప్రజా సమస్యల స్వీకరణ - 230 అర్జీలు నమోదు**

**పెండింగ్ దరఖాస్తులపై వేగవంత చర్యలు తీసుకోవాలి -జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**










**నంద్యాల బ్యూరో, ఏప్రిల్ 20 (రిపబ్లిక్ న్యూస్):** ముఖ్యమంత్రి కార్యాలయం నుంచి రీ-ఓపెన్ అయిన దరఖాస్తులను ప్రత్యేక శ్రద్ధతో త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్ హాల్‌లో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో ప్రజల నుంచి వినతులను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో డీఆర్వో రాము నాయక్, పీజీఆర్ఎస్ నోడల్ అధికారి ఉమామహేశ్వరి తదితర జిల్లా అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రాష్ట్ర ముఖ్యమంత్రి మరియు ఉప ముఖ్యమంత్రి స్వయంగా పరిశీలించి రీ-ఓపెన్ చేసిన దరఖాస్తులపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించి వేగవంతంగా పరిష్కరించాలన్నారు. ప్రజా సమస్యలపై సరైన ఎండార్స్‌మెంట్ ఇవ్వకపోతే ప్రభుత్వం దానిని తీవ్రంగా పరిగణిస్తుందని హెచ్చరించారు. ప్రతి దరఖాస్తును బాధ్యతాయుతంగా పరిశీలించి, సమగ్రంగా నివేదికలు సమర్పించాలని అధికారులకు సూచించారు. జిల్లాలో మొత్తం 5,283 దరఖాస్తులు రీ-ఓపెన్ చేయబడగా, వాటిలో 4,919 దరఖాస్తులు పరిష్కరించబడ్డాయని, ఇంకా 364 దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు. పెండింగ్‌లో ఉన్న దరఖాస్తుల విషయంలో సంబంధిత అర్జీదారులతో సంప్రదించి తక్షణమే పరిష్కారం చూపాలని ఆదేశించారు. ముఖ్యమంత్రి కార్యాలయం పరిధిలో 167 దరఖాస్తులు రీ-ఓపెన్ కాగా, వాటిలో 161 పరిష్కరించబడ్డాయన్నారు, ఇంకా 6 దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయని, అలాగే ఉప ముఖ్యమంత్రి కార్యాలయం పరిధిలో 26 దరఖాస్తులు రీ-ఓపెన్ కాగా, వాటిలో 25 పరిష్కరించబడి, 1 దరఖాస్తు పెండింగ్‌లో ఉందని తెలిపారు.

**రెవెన్యూ క్లినిక్స్ ద్వారా 162 దరఖాస్తుల స్వీకరణ**

భూ సంబంధిత సమస్యలను సమగ్రంగా పరిష్కరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన రెవెన్యూ క్లినిక్స్ ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తున్నామని కలెక్టర్ తెలిపారు. ఈ క్లినిక్స్ ద్వారా భూ సమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించి వేగంగా పరిష్కరించే అవకాశముందని పేర్కొన్నారు. రెవెన్యూ క్లినిక్స్ ద్వారా మొత్తం 162 దరఖాస్తులు స్వీకరించగా, వాటిలో రెవెన్యూ మరియు గ్రామ/వార్డు సచివాలయ సేవలకు సంబంధించినవి 6, అడంగల్ సవరణలకు సంబంధించినవి 27, చుక్కల భూముల క్రమబద్ధీకరణ మరియు 22-ఎ భూములకు సంబంధించినవి 28, అసైన్డ్ భూములు మరియు భూ ఆక్రమణలకు సంబంధించినవి 25, రెవెన్యూ కోర్టు విచారణలు/ఆర్ఓఆర్‌కు సంబంధించినవి 22, సర్వే మరియు రీ-సర్వేలకు సంబంధించినవి 51, దేవాదాయ మరియు వక్ఫ్ భూములకు సంబంధించినవి 3 దరఖాస్తులు ఉన్నాయని వివరించారు.

**పీజీఆర్ఎస్ ద్వారా స్వీకరించిన ప్రజా సమస్యలు**

1) చాగలమర్రి మండలం ముత్యాలపాడు గ్రామానికి చెందిన ఉలవపల్లె సంజీవ రాయుడు, సర్వే నెంబర్ 416లో ఉన్న 0.75 సెంట్ల తన భూమిని ఆన్‌లైన్‌లో నమోదు చేయించాలని జిల్లా కలెక్టర్‌కు అర్జీ సమర్పించారు.

2) నంద్యాల మండలం సంజామల గ్రామానికి చెందిన గుంతమల్ల శ్రీదేవి, తనకు కాళ్ల-చేతులు సరిగా పనిచేయక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నానని, వికలాంగుల పెన్షన్ మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్‌కు అర్జీ సమర్పించారు.

3) నందికొట్కూరు మండలం బ్రాహ్మణ కొట్కూరు గ్రామానికి చెందిన మల్ల నూరుద్దీన్, సర్వే నెంబర్ 150లోని 2.56 ఎకరాల భూమి తన పేరుపై ఉన్నప్పటికీ, ఇప్పటివరకు ఒక్కసారైనా అన్నదాత సుఖీభవ పథకం కింద ఆర్థిక సహాయం అందలేదని జిల్లా కలెక్టర్‌కు అర్జీ సమర్పించారు.

4) నందికొట్కూరు మండలం కాకనూరు గ్రామానికి చెందిన పెరుమాళ్ల రాజు, సర్వే నెంబర్ 1150లోని 1.50 ఎకరాల భూమిని గత పది సంవత్సరాలుగా సాగు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నామని, ఆ భూమిని ఆన్‌లైన్‌లో నమోదు చేసి పాసుబుక్కులు మంజూరు చేయించాలని జిల్లా కలెక్టర్‌కు అర్జీ సమర్పించారు.

# కర్నూలులో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు 115 వినతులు

**ఫిర్యాదులపై త్వరితగతిన విచారణ**

**-బాధితులకు చట్టపరమైన న్యాయం చేస్తామని ఎస్పీ విక్రాంత్ పాటిల్ హామీ**





**కర్నూలు క్రైమ్ ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ ఏప్రిల్ 20)** ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుని వేగంగా పరిష్కరించేందుకు కర్నూలు జిల్లా పోలీసు శాఖ చేపట్టిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి విశేష స్పందన లభించింది. సోమవారం కొత్తపేటలోని టూ టౌన్ పోలీస్ స్టేషన్ సమీపంలో ఉన్న ఎస్పీ క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో మొత్తం 115 ఫిర్యాదులు స్వీకరించారు. జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ఫిర్యాదుదారులతో ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ స్వయంగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. అందిన ప్రతి ఫిర్యాదుపై వెంటనే స్పందించి చట్టపరంగా చర్యలు తీసుకుని బాధితులకు న్యాయం చేయాలని సంబంధిత పోలీసు అధికారులకు ఆయన ఆదేశించారు.

ఈ సందర్భంగా నడవలేని వృద్ధుల వద్దకు స్వయంగా వెళ్లి వారి సమస్యలను తెలుసుకోవడం కార్యక్రమానికి ప్రత్యేకతగా నిలిచింది. భూ వివాదాలు, ఉద్యోగ మోసాలు, కుటుంబ వేధింపులు, రోడ్డు ప్రమాదాలు, భూమి ఆక్రమణలు వంటి పలు అంశాలకు సంబంధించిన ఫిర్యాదులు వచ్చాయి.

ప్రజలు ఎలాంటి భయాందోళనలు లేకుండా తమ సమస్యలను పోలీసులకు తెలియజేయాలని, అందిన ఫిర్యాదులన్నింటిపై చట్టపరంగా విచారణ జరిపి త్వరితగతిన పరిష్కారం అందిస్తామని ఎస్పీ విక్రాంత్ పాటిల్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ (అడ్మిన్) హుస్సేన్ పీరా, సిఐలు శివశంకర్, రామకృష్ణ, రామయ్య నాయుడు తదితరులు పాల్గొన్నారు.

printed and published by B.Nagendra on behalf of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501. EDITOR: BOJJANAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic144@gmail.com